17 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 50 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



వెలుతురు

విలేకరులు కావలెను

జిల్లాలవారిగా బ్యూరోలు ,

స్టాఫర్లు , విలేకర్లు కావలెను.

రంగారెడ్డి, నల్లగొండ జిల్లా వారికి మరియు అనుభవజ్ఞులకు అధిక ప్రాధాన్యం

వివరాలకు సంప్రదించండి

73061 03035

91773 87328


# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

## ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

## సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

## ఇచ్చిపుచుకునే వాతావరణంలో చర్చలు జరిగాయన్న నిమ్మల



- కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీ యంత్రాలు
- ఇరు రాష్ట్రాలు.. జల్‌శక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం...
- జీఆర్ఎంబీ తెలంగాణలో.. కేఆర్ఎంబీ ఆంధ్రప్రదేశ్‌లో...
- కేసీఆర్ చేసిన అన్యాయాలను సరి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.
- పదేళ్లు అధికారంలో ఉండి ఏ సమస్య పరిష్కరించలేకపోయారు..
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్‌కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు– పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన



## జల వివాదాలశాశ్వత పరిష్కారానికి కృషి...



*తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న జల వివాదాల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గోదావరి, కృష్ణా... వాటి ఉప నదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు... నిర్మాణ ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టులు, ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల్లోని వివిధ అంశాల పరిశీలనకు ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, జల్‌శక్తి అధికారులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని సీఎం వెల్లడించారు.*

పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.



## ఎమ్మెల్యే గెలుపు తో మొక్కు తీర్చుకున్న గ్రామస్థులు...

*పాయల్ శంకర్ పై అభిమానం చాటుకుని తలనీలాలు సమర్పించిన జైనథ్ మండల అడా గ్రామస్థులు*

**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**
ఒకటి కాదు.. రెండు కాదు... మూడు సార్లు సైతం ఓటమి చవిచూసిన పట్టు వీడని విక్రమార్కుడిలా నాలుగో సారి పోటీ చేసి ఎమ్మెల్యే గా గెలుపొందిన తమ అభిమాన

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ఎంపిటిసి,జడ్పీటీసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**
త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ–సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ–సీ స్థానాలను

## ఇంటికొకరు సీపీఆర్ శిక్షణ తీసుకోండి

- సీపీఆర్ పై డాక్టర్ శ్రీనివాస్ చేస్తున్న సేవలు అమూల్యం
- డాక్టర్ రామక శ్రీనివాస్ ను అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- సీపీఆర్ పై రూపొందించిన పోస్టల్ స్టాంప్ ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ వెలుతురు జూలై 16:**
అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని చేతులతో చాతీ మర్ధన చేసి తిరిగి బతికించే %జూ=% (కార్డియో పల్మొనరీ రీససిటేషన్) ప్రక్రియపై గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా శిక్షణ ఇస్తూ, ఎన్నో అవార్డులు అందుకున్న డాక్టర్ రామక శ్రీనివాస్ సేవలు అద్భుతమని కేంద్ర హెూంశాఖ






## ఢిల్లీలో రెండోరోజు బిజీగా సిఎం చంద్రబాబు



- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ
- సాస్కి పథకం కింద అదనంగా 10వేల కోట్లు అభ్యర్ధన
- అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు వినతి

**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**
రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికమంత్రినిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు.

## తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

- కేసులకు భయపడేది లేనేలేదు
- వడ్డీతో సహా చెల్లించడంఖాయం
- ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి
- కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్

**అమరావతి,జూలై16( వెలుతురు):**
తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరపున పోరాటం ఆగేది



## ఎమ్మెల్యే గెలుపు తో మొక్కు తీర్చుకున్న గ్రామస్థులు...

నేత పాయల్ శంకర్ పై తన స్వగ్రామమైన జైనథ్ మండలం అడా గ్రామానికి చెందిన గ్రామస్తులు అభిమానాన్ని చాటుకున్నారు. తమ గ్రామానికి చెందిన పాయల్ శంకర్ గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తన అభిమాన నాయకుడు ఎమ్మెల్యే గా గెలుపొందుతే శ్రీ వెంకటేశ్వర స్వామి 150 మంది దర్శించుకుని సామూహికంగా తలనీలాలను సమర్పిస్తామని గ్రామస్థులు ఎన్నికల సమయంలో మొక్కుకున్నారు. దీంతో ఎమ్మెల్యే గెలుపొందిన పాయల్ శంకర్ పై ఉన్న అభిమానం తో గ్రామస్తులు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని ఆధ్యాత్మికంగా వ్యక్త పరిచారు. గ్రామస్థులు మొక్కు చెల్లించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిశారు. దీంతో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ తన రాజకీయ విజయంలో అడా గ్రామ ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజల అండదండతో ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని తెలిపారు. రాజకీయాల్లోనే కాకుండా ఏ ఇతర సమస్యలోనైనా తమ గ్రామస్తులు ఎల్లవేళలా అండగా నిలిచారని, ఇది తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. తన జీవితకాలం గ్రామస్తులకు అదిలాబాద్ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.ం

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇంటికొకరు సీపీఆర్ శిక్షణ తీసుకోండి

సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. సీపీఆర్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను నిలిపిన డాక్టర్ శ్రీనివాస్ ధన్యజీవి అని పేర్కొన్నారు. ప్రస్తుతం గుండె పోటు మరణాల సంఖ్య ఎక్కువైన నేపథ్యంలో ప్రతి ఇంటికి కనీసం ఒక్కరైనా సీపీఆర్ ప్రక్రియపై శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం రోజున సాయంత్రం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన డాక్టర్ శ్రీనివాస్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిశారు. సీపీఆర్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రూపొందించిన స్టాంప్ ని కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు సీపీఆర్ పై పోస్టల్ స్టాంప్ ని ముద్రించడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని సాధారణంగా ఎవరైనా ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఏమాత్రం ఆలస్యమైనా చనిపోయే ప్రమాదముందన్నారు. కానీ గుండె ఆగిపోయి పడిపోయిన వెంటనే సీపీఆర్ చేస్తే రోగి లేచే అవకాశముందని, తర్వాత తీసుకుపోతే సకాలంలో వైద్యం అంది బతికుతారని చెప్పారు. ఈమధ్య కాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువ అయ్యాయని, ఆహారపు అలవాట్లు, సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి కారణాలే ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇంటికి ఒకరు CPR లో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కపిలవాయి రవీందర్ తోపాటు పలువురు పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రెండోరోజు బిజీగా సిఎం చంద్రబాబు

రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు- వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం వెంట రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు ఎంపిలు, మంత్రులు ఉన్నారు. ఉదయం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు-చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు- చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు- వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు-, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు-కు రూ.170 కోట్లు-, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు-మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటు-ను పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు- సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

### జల వివాదాలశాశ్వత పరిష్కారానికి కృషి...

జల్‌శక్తి కార్యాలయంలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. జల్‌శక్తి, ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కమిటీ గోదావరి, కృష్ణా నదుల నీటి కేటాయింపులు, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నసమస్యలను ఆ కమిటీ పరిశీలించి చర్చిస్తుందని సీఎం వెల్లడించారు. ఆ తర్వాత ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై పైస్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. కృష్ణా నది జలాల్లో ఏ రాష్ట్రం ఎంతమేర నియోగించుకుంటున్నదనే విషయంపై టెలీమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని తాము ప్రతిపాదించగా... దానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిదన్నారు. ఈ రకంగా ఒక సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకు సంబంధించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ), ఇతర సంస్థలు తెలిపిన వివరాలపై చర్చించి మరమ్మతుల విషయాన్ని ప్రస్తావించగా.. మరమ్మతులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందని సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం... తర్వాత కాలంలో జరిగిన అపెక్స్ కమిటీలో గోదావరి నది యాజమాన్య బోర్డు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాలను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోటి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారని.. గోదావరి నదియాజమాన్య బోర్డును తెలంగాణలో, కృష్ణా నది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని బుధవారం రోజున సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. బనకచర్లకు సంబంధించి తాము చేసిన ఫిర్యాదులపై కేంద్ర ప్రభుత్వం పరిధిలోని సంస్థలు స్పందించి అభ్యంతరాలు చెప్పినందున ఆ అంశమే ప్రస్తావనకు రాలేదని ఓ ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులిచ్చారు. కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదాత్తం చేసి అన్యాయం చేశారని.. వాటిని పరిష్కరించడానికి విధివిధానాలను ముందుకు తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.. టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించడం తెలంగాణ విజయమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చర్చలు సహృద్భావ వాతావరణంలో జరిగాయని సీఎం తెలిపారు. సుహృద్భావం వాతావారణం చెడిపోతే బాగుండునని కొంతమందికి ఉందని... ఇరు రాష్ట్రాలు కొట్టుకుంటే తమకు బాగుంటుందని వాళ్లు అనుకుంటున్నారని... వారిని చూసి జాలిపడడం తప్ప ఏం చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా వాళ్లు (బీఆర్ఎస్‌ను ఉద్దేశించి) ఏ సమస్య పరిష్కరించలేకపోయారని.. వాళ్ల దుఃఖాన్ని, బాధను తాము అర్థం చేసుకుంటామని సీఎం వ్యాఖ్యానించారు. వాళ్లకు సమాధానం ఇవ్వడానికి తాము లేమని, తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా తామున్నామని.. పరిపాలన ఎలా చేయాలో తమకు తెలుసని సీఎం తెలిపారు. వివాదాలు చెలరేగకుండా సమస్యలను శాశ్వత పరిష్కారం చూపడం తమ బాధ్యతని సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, అభిషేక్ మను సింఘ్వీ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, సురేష్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు.

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందుబాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్థాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీఐజీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళు ,, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్లతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు- చేస్తే అక్కడకు వెళ్తుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు తీరుపై జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఎపిలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోచేతి నీళ్లు తాగే అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు మాట వినకుంటే తప్పుడు కేసులు పెట్టి పోలీస్ అధికారులను వేధిస్తున్నారని మండిపడ్డారు. తన మాట వినని పోలీస్ అధికారులు సస్పెండ్ చేయడం లేదా విఆర్‌కు పంపించడం జరుగుతుందని జగన్ విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా ? ఆటవిక రాజ్యంలో ఉన్నామా ? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు ? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా ? అని అడిగారు. ఎల్లో పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. సినిమా డైలాగులు చెప్పినా.. పోస్టర్లు ప్రదర్శించినా కేసులేనన్నారు. సినిమా డైలాగులు చెబితే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి ? అని ప్రశ్నించారు. బాలకృష్ణ, పవన్ సినిమాల్లో ఇంతకంటే దారుణమైన డైలాగులే ఉంటున్నాయి.. మరి వాటి సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతీ ఆలోచనా కుట్రేనని ఆరోపించారు. రైతులకు తోడుగా నిలిస్తే తమపై కేసులు పెట్టారు అని చెప్పారు. తమ వాళ్లను తాము పరామర్శించినా కేసులు పెడుతున్నారు అని నిప్పులుచెరిగారు. కావాలనే తన సెక్యూరిటీని తగ్గించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన పర్యటనల్లోనూ ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. తన పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు అని చెప్పారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు తమకు సహకరించలేదు అని జగన్ అన్నారు. రైతులు సమన్వయంతో ఉంటున్నారు కాబట్టే పరిస్థితి చేజారిపోవడంలేదు అని చెప్పారు. నిజంగా 50 వేలమంది 40 మంది మీద పడి ఉంటే పరిస్థితి ఏంటి ? అని అడిగారు. పోలీసులు ఉంటోంది తన పర్యటనల్లో భద్రత కలిపించేందుకు కాదు అని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా ఉండేందుకు పోలీసులు.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం అని ఆరోపించారు. చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా అని జగన్ ప్రశ్నలు సంధించారు.

## అవినీతి సొమ్ము గురించి మాట్లాడు

**- కాళేశ్వరం అవినీతిపై చర్చించు**

**- పదేళ్ల దోపిడీపై ప్రజల్లో ప్రస్తావించు**

**- సిఎం రేవంత్‌పై విమర్శలు చేసే అధికారం నీకెక్కడిది**

**- కెటిఆర్ వ్యాఖ్యలపై ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్**

**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**

విమర్శలు చేసే ముందు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, కాళేశ్వరం దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని కెటిఆర్‌కు కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్రెడ్డి సవాల్ చేశారు. పదేళ్లపాటు అడ్డంగా రాష్ట్రాన్ని దోచుకుని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్‌పై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అసలు పదేళ్లు అధికారంలో ఉండి, కృష్ణా, గోదావరి నదులపై ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తెచ్చుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కేటీఆర్, ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత గురించి నోరు విప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ పాలనలో కట్టినా, అది కూలిపోయింది. ఈ ప్రాజెక్టు పేరిట హరిరామ్, నూనె శ్రీధర్, మురళీధరరావు వంటి ఇంజనీర్లు వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఏసీబీ లెక్కలు తేల్చే పనిలో ఉంటే,



కేటీఆర్‌కు సమాధానం చెప్పే దమ్ము లేదు. తన రక్తాన్ని రంగరించి కాళేశ్వరం కట్టానని చెప్పే కేసీఆర్ ఫ్యామిలీ దోపిడీ ఎంతో తెలంగాణ ప్రజల ఊహకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు దీటుగా కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. నేను పెడితే పెళ్లి, ఇంకెవరు పెట్టినా పిండాకూడే అన్నాడట వెనకటికి అంటూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఈ సన్నాసి పదేళ్ల పాలనలో ఏం సాధించాడని ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధతపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కాళోజీ వంటి మహాకవి పేరు తీసుకునే అర్హత కేటీఆర్‌కు ఉందా? తన ఫాంహౌస్‌లు, ప్రగతి భవన్‌లు పది నెలల్లో కట్టుకుని కులికిన ఈ దుర్మార్గుడు, వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని పదేళ్లు మొండి గోడలుగా వదిలేశాడు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాన్ని పూర్తి చేసింది. అయినా, కాళోజీ పేరు తీసుకోవడానికి కేటీఆర్‌కు సిగ్గు అనిపించడం లేదా అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో దోచుకుని, పార్టీ పేరు మార్చుకుని, ప్రజలను ఏమార్చిన కేటీఆర్‌కు ఈ రోజు తెలంగాణ భావోద్వేగాలు పట్టవా? అధికారం కోల్పోయిన కసితో, రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య అనుమానాలు సృష్టించి, తెలంగాణ ప్రజల మెదళ్లలో విషం నింపాలని చూస్తున్నాడు. కానీ, ఈ కుట్రలు ఫలించవని ఎంపీ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం దేవుడితోనైనా కొట్లాడతానని రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రతిజ్ఞ తెలంగాణ ప్రజల గుండెలను తాకింది. కానీ, తెలంగాణ భవిత కోసం దేవుడితోనే కాదు, కల్వకుంట్ల దెయ్యాలతో సైతం పోరాడాల్సిన అవసరం ఉందని ఈసారి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఈ కేటీఆర్ లాంటి అవకాశవాదుల కుట్రలను ఎప్పటికీ సాగనివ్వరని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సన్నాసి కేటీఆర్‌కు చరిత్ర ఒక గుణపాఠం నేర్పిందని, తెలంగాణ ప్రజలను ఎవరూ మోసం చేయలేరని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.




కర్ణాటక, బెంగుళూరులో జరుగుతున్న ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఏఐసీసీ ఓబీసీ సలహా మండలిలో తెలంగాణ లో చేసిన కుల గణన, బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టం, తాజా కేబినెట్ తీర్మానం తదితర అంశాలను ఓబిసి అడ్వైజరీ కౌన్సిల్లో లేవనెత్తనున్న కొండా సురేఖ.

**బెంగళూరు వెలుతురు జూలై 16:**

## దసరా నాటికి ఉప్పల్ పై ఓవర్ పూర్తి


**పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## కాళేశ్వరంలో అవినీతి జలగలు

- **ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు**
- **అవినీతిపై దృష్టి సారించిన ఇడి**



**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ–దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ఎ÷–లాట్లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు–బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎ÷–లాట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు–బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్లాండ్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు–న్నారు. ఏసీబీ ఏప్రిల్లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు– వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు– ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

## "మొన్న సంధ్య, నిన్న తనుషా మహాలక్ష్మి, నవీంద్ర....ఈ రోజెవరూ?...రేపు ఎవరూ...?"

### ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ చావులకు కారకులు ఎవరు?

**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**

***"తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్, SC,ST కమీషన్, రాష్ట్ర మహిళా కమీషన్, బాలల హక్కుల కమిషన్ లు ఆఫీసులకే పరిమితం కాకుండా విస్తృతంగా పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేయాలి."***



**తనూష మహాలక్ష్మి (15 సం లు),**



**నవీంద్ర (16సం లు)**

గురుకులాలు, కేజీబివి స్కూళ్ళలో పిల్లల ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించిదఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థుల జీవితాలను కాపాడాలనీ బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) కోరింది. ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలు మానసిక కుంగుబాటుకు లోనుకాకుండా మండలానికి ఇద్దరు చొప్పున కౌన్సిలర్స్ ను నియమించి పిల్లలకు కౌన్సిలింగ్ ఇప్పించాలనీ వారు కోరారు. వారు ఆ మండలం లోని పిల్లలందరికీ నిరంతరము కౌన్సిలింగ్ ఇచ్చేలా చూడాలి. పిల్లల మానసిక స్థితిని ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఈ కౌన్సిలర్స్ దృష్టికి తీసుకువస్తే వారికి తగువిధంగా కౌన్సెలింగ్ నిర్వహించి వారికి మనో ధైర్యాన్ని ఇవ్వడం వలన విద్యార్థుల జీవితాలను కాపాడవచ్చని అన్నారు. పిల్లలు ఆటపాటలలో ఎక్కువగా పాల్గొనేలా చేయాలి. ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లలుగా చూసుకోవాలి. దూషించడం కొప్పడటం కాకుండా వాళ్ళు చదువులో వెనుకబడటానికి కారణం, వాళ్ళ కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకొని పాజిటివ్ గా ఆలోచించాలి. మన ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారి సామాజిక నేపథ్యం చూడాలి. చాలా మంది పిల్లలు తెలిసి తెలియక సినిమాలు సామాజిక మాధ్యమాల ప్రభావంతో ప్రేమ వలయంలో పడిపోతున్నారు. కొంతమంది మృగాళ్లు స్కూల్ పరిసరాలు, ఆడపిల్లల ఇళ్ల చుట్టూ తిరుగుతూ ట్రాప్ లో పడేస్తున్నారని షీ టీమ్స్ కూడా అన్ని విద్యాసంస్థలను సందర్శిస్తూ వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.

గురుకులాలు తదితర విద్యాసంస్థలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులు స్పందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని అనడం, సంఘటనలు జరిగితే కలెక్టర్లదే బాధ్యత అనడం పరిపాటి అయింది. కొద్దిరోజులు గడువగానే యథా తథంగా సమస్యలు ఉంటున్నాయి. నిరంతరము పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం జరుగుతుంది. ఇది ఎంతమాత్రమూ సరైంది కాదు. అలాగే అన్ని విద్యాసంస్థల్లో టాయిలెట్స్, బాత్ రూమ్ లు సరిపోను ఉండేలా ప్రభుత్వం చూడాలి. రన్నింగ్ వాటర్ కొరతకూడ తీవ్రంగా ఉన్నది. టాయిలెట్స్, బాత్ రూం లు సరిపోను లేకపోవడం వల్ల పిల్లలు కాలకృత్యాలు తీర్చుకోవడం, స్నానాలు చేయటానికి సమయం సరిపోవడం లేదు. దాంతో పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో తరచుగా అనారోగ్యం పాలు కావడం జరుగుతుంది. భోజనంలో కూడా నాణ్యత లోపం లేకుండా చూడాలి. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ కమీషన్ ను నియమించి, ఆ బాధ్యత వారికి అప్పగించాలి. ప్రక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ ఫుడ్ కమీషన్ఏ ర్పాటు చేశారు. దాంతో ఫుడ్ కమీషన్ విస్తృతంగా తనిఖీలు చేస్తూ నాణ్యమైన భోజనం పిల్లలకు అందేలా చూస్తున్నది. మన రాష్ట్రంలో కూడా తెలంగాణ ఫుడ్ కమీషన్ ను ఏర్పాటు చేసి గురుకులాల్లో, ప్రభుత్వ స్కూళ్ళలో భోజనము తనిఖీ బాధ్యత దానికి అప్పగించినట్లైత కొంతవరకు ఫలితం ఉంటుందని బాలల హక్కుల సంక్షేమ సంఘం అభిప్రాయపడుతోంది. అదేవిధంగా ఇప్పటికే మన తెలంగాణలో ఉన్న తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్, %ాజ, ాా% కమీషన్, రాష్ట్ర మహిళా కమీషన్, బాలల హక్కుల కమిషన్ కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలను పర్యటించాలి, పర్యవేక్షణ చేయాలి. అన్ని రకాల విద్యాసంస్థలను విస్తృతంగా పర్యవేక్షణ ఆకస్మిక తనిఖీలు చేయాలి. ఇటీవల రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద గారు ప్రయివేట్ కార్పోరేట్ కళాశాలల హాస్టళ్లను తనిఖీ చేసి వాటిల్లో ఉన్న అసౌకర్యాలను బట్టబయలు చేశారు. అట్లాగే ప్రభుత్వ గురుకులాలు,కేజీబివి స్కూళ్ళు, ఇతర పాఠశాలలను కూడా తనిఖీ చేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతున్నది. తమ పర్యవేక్షణలో విద్యాసంస్థల్లో లోపాలుంటే బాధ్యులపై చర్యలకు వెనుకడకూడదు. గురుకులాల్లో, ప్రభుత్వ స్కూళ్ళలో ఏజెన్సీలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. వాళ్ళు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వండిపెట్టేలా పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాము.



**ఇంజమూరి రఘునందన్**
**సెల్: 9866102962.**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**బాలల హక్కుల సంక్షేమ సంఘం BHSS**

## నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన

- **పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో హుస్నాబాద్ నియోజవర్గం మొత్తం విడతల వారిగా గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ ఏర్పాటు**
- **నేడు కోహెడ మండల కేంద్రంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభించనున్న గవర్నర్**
- **నియోజకవర్గంలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు**
- **హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న కార్యక్రమం**
- **ఇక నుండి పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడకం తప్పనిసరి**



**హుస్నాబాద్ వెలుతురు జూలై 16:**

హుస్నాబాద్ నియోజవర్గంలో స్థానిక శాసన సభ్యులు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజవర్గంను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి తన తండ్రి పేరిట పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. స్టీల్ బ్యాంక్ ద్వారా పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో స్టీల్ వస్తువుల వినియోగం పెంచి ప్లాస్టిక్ ను తగ్గించేలా చర్యలు తీసుకోనున్నారు. దీనిపై ఇప్పటికే మహిళా సంఘాల ద్వారా గ్రామగ్రామాన అధికారులు అవగాహన కల్పించారు. ఈ స్టీల్ బ్యాంక్ ఈరోజు గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించను న్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని విడతల వారిగా అన్ని మండలాలు, హుస్నాబాద్ పట్టణం 164 గ్రామాల్లో 276 మహిళా సంఘాల ఆధ్వర్యంలో వీటి నిర్వహణ కొనసాగించనున్నారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ , వాటర్ , టీ గ్లాస్ లు ,కప్స్ , డిష్ లు ,బకెట్లు , చెంచాలు వంటలకు అవసరమైన గిన్నెలు ఈ స్టీల్ బ్యాంక్ లో అందుబాటులో ఉంచనున్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా రోగాల బారిన పడుతుండడంతో స్టీల్ సామాగ్రి వైపు ప్రజలు మారేలా ఈ స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు మండలాల , హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 6,443 మహిళా సంఘాల్లో 69,706 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో సెర్ప్ కింద 164 గ్రామాల్లోని 276 మహిళా సంఘాలు ,మెప్మా కింద హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 20 వార్డుల్లో 22 మహిళా గ్రూప్ లో 5141 మంది సభ్యులు ఉన్నారు. వీటికి స్టీల్ బ్యాంక్ అందించనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ కార్యక్రమాన్ని ఈరోజు గురువారం సాయంత్రం 4:00 గంటలకు కోహెడ మండల కేంద్రంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హైమవతి పర్యవేక్షించి అన్ని ఏర్పాట్లు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటిసారి గవర్నర్ వస్తుండడంతో కార్యక్రమంలో పాల్గొనడానికి స్థానిక నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.


## మహిళలకుస్వయం ఉపాధి పథకాలు

- **కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత**
- **పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి**
- **ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి,జూలై16( వెలుతురు):**

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు–చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు–, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు– చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు–ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు–న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు– వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు– ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు– కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.




## మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- **ఆకస్మిక తనిఖీలు చేపడతామన్న ట్రాఫిక్ డిసిపి**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

హైదరాబాద్ లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల విషయంలో మరింత స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. మధ్యాహ్నం కూడా తనిఖీలు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నట్లుట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ తెలిపారు. ఇకనుంచి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు– చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో ప్రజలు ఉన్నారు.. ఇక నుంచి డే–టైమ్ లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ బస్ డ్రైవర్ లు మద్యం సేవించి పట్టుబడటం ఆందోళన కలిగించిందని అన్నారు. 35 మంది స్కూల్ బస్ డ్రైవర్లు పట్టపగలు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకడం షాక్ కి గురి చేసిందని అన్నారు. బస్, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు– గుర్తించినట్లు చెప్పారు. ఉదయం వేళల్లో స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వ్యాన్, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నడపటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని.. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రుల్లోనే కాదు.. ఉదయం కూడా కొన్ని ఏరియాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని భావించినట్లు చెప్పారు. మైనర్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు.మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు–.. 2800 వాహనాల వెహికిల్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసేందుకు ట్రాన్స్ పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు– చెప్పారు.

# సంపాదకీయం..

# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు– ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు– ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పాలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు– దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వరావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.


(ఆధ్యాత్మిక చింతన )

## కర్కాటక సంక్రమణం

### దక్షిణాయనం ప్రారంభం

**తిరుమల,జూలై16(ఆర్‌ఎన్‌ఎ):**

ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.




## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

**- రైతుల్లో తీవ్ర ఆందోళన...భయం**

**- ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన**

**అమరావతి,జూలై16( వెలుతురు):**




అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటి– రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు– కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు– తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ అథారిటీ– సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు– గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ– ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

## ముఖం చాటేసిన వర్షాలు

**- నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన**

**- వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం**

**వరంగల్,జూలై16( వెలుతురు):**



అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు– వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు– వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు– వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు– మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు– లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు– వర్షపాతం నమోదైంది.

## భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆసుపత్రిలో చేరిక.

**- పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు**



**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**
తెలంగాణ భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్రాధ్యక్షులు, వరధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ధర్మపోరాటంలో గాయపడటంతో హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్ F బ్లాక్, 5వ అంతస్తు, గది సంఖ్య 625లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భాజపా రాష్ట్రాధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు శ్రీధర్ ని పరామర్శించేందుకు ఆసుపత్రికి వస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుండి వివరాలు తెలుసుకోనున్నారు. పార్టీకి అత్యంత నిబద్ధతతో సేవలందిస్తున్న శ్రీధర్ గాయపడిన వార్తతో రాష్ట్రవ్యాప్తంగా భాజపా కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో ప్రతిరోజు సైకాలజీ తరగతులు నిర్వహించాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**
ప్రభుత్వ వసతి గృహాలలో మరియు గురుకులాలలో చదివే విద్యార్థులకు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులు ప్రతిరోజు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ మధ్య తరచుగా గురుకులాలలో మరియు ప్రభుత్వ వసతి గృహాలలో చదివే విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం చాలా బాధాకరమని అన్నారు.విద్యార్థుల్లోనీ ఆందోళనను తగ్గించి,ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.మోటివేషన్,ఆందోళన నుంచి బయటపడడం తదితర అంశాలపై అవగాహనతో పాటు గొప్ప గొప్ప వ్యక్తులు సాధించిన వారి యొక్క విజయాలను వివరించాలన్నారు.విద్యార్థులు తొలిసారి గురుకులానికి రావడంతో వారు కొంత ఆందోళన చెందుతున్నారన్నారు. అలాంటి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎక్కువ సార్లు కలిసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, ఓయు జెఏసి చైర్మన్ బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ని కలిసిన అనంతల రామ్మూర్తి గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**
2025 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగు ల్లాగా వెలిసిన ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు యదేచ్ఛగా విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తూన్న ఇంటర్ కళాశాలలు అటువంటి కళాశాలపై తక్షణమే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని DIEO కి ఆదేశాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసిన రామ్మూర్తి గౌడ్ ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు మంగ్య నాయక్ పాల్గొన్నారు

## యూనివర్సిటీ టాపర్ కి గవర్నర్ అవార్డు



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 16 :**
యూనివర్సిటీ టాపర్ కి గవర్నర్ అవార్డు ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్లో తెలంగాణ యూనివర్సిటీలో టాపర్ గా నిలిచిన మలమంచి శిల్ప గురు రాజ్ శర్మలకు మంగళవారం హైదరాబాదులోని డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్, అకాడమీ ఎక్సలెంట్ అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## గాంధీ ఆసుపత్రిని సందర్శించిన ఇందిరాశోభన్

**- రోగులకు పరామర్శ వైద్య సేవలపై ఆరా**

**- సంతృప్తి వ్యక్తం చేసిన పేషంట్లు, వైద్య సిబ్బందిని అభినందించిన కాంగ్రెస్ నేత**







**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు ఆ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్. ఇవాళ ఆమె గాంధీ ఆసుపత్రిని సందర్శించారు. ఆయా వార్డులకు స్వయంగా వెళ్లి, చికిత్స పొందుతున్నపేషంట్లను పరామర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది పనితీరు ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. గాంధీ ఆసుపత్రి వైద్య సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు సకాలంలో చికిత్స చేస్తున్నారని, సిబ్బంది సరైన సమయానికి మందులు అందిస్తున్నారని రోగులు తెలిపారు. అనంతరం.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఇందిరా శోభన్ అభినందించారు ఇందిరాశోభన్. ఆసుపత్రి ఆర్ఎంఓ యుగంధర్‌ను కలిసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పోతుగంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాగెన్ ఫుడ్స్ పై అవగాహన కల్పించిన యువ రైతు రమేష్ రెడ్డి

**- నష్టాల్లో డ్రాగెన్ ఫుడ్స్ పండించే రైతులు..**

**- డ్రాగన్ ఫ్రూట్ పోషకాలు, జ్యూస్, సలాడ్ ల ప్రదర్శన..**

**- ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక డీఎస్పీ బి. సైదా నాయక్...**







**జహీరాబాద్ వెలుతురు జూలై 16:**
డ్రాగెన్ ఫుడ్స్ పండించే రైతులు ప్రస్తుతం చాలా నష్టాల్లో ఉన్నారని రంజోల్ గ్రామానికి చెందిన డ్రాగెన్ ఫుడ్స్ యువ రైతు బసంత్ పూర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. డ్రాగన్ ఫ్రూట్ రైతు కష్టాలు వివరిస్తూ.. పోషకాలు, పండ్ల ప్రయోజనాలు వివరిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బుధవారం వారు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు స్థానిక డిఎస్పీ బి. సైదా నాయక్ చేతుల మీదుగా డ్రాగన్ ఫ్రూట్ పోషకాలు, జ్యూస్, సలాడ్, పింక్, ఎల్లో డ్రాగన్ పండ్లను ప్రదర్శిస్తూ జహీరాబాద్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రాగెన్ ఫుడ్స్ ను గత 8 సంవత్సరాలనుండి పండించడం జరుగుతుందని తెలిపారు. గత 7 సంవత్సరాల వరకు రైతులు అద్భుతమైన లాభలను పొందటం జరిగిందని తెలిపారు. ఈ మధ్య డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేస్తున్న రైతులకు కనీస గిట్టుబాటు ధర దక్కడం లేదని మధ్య దళారులు మాత్రం 100 నుంచి 150 రూపాయలు లాభాలు అర్జిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పండును 100 మందిలో 10 మంది మాత్రమే తింటున్నరని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్?లో మంచి పోషకాలు ప్రోటీన్, కేలరీలు, ఐరన్ కంటెంట్, విటమిన్ సి, విటమిన్ ఇ, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయన్నారు. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుందని, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని అన్నారు. అదేవిదంగా అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడానికి మరియు జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుందని తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే ఫైబర్, పొటాషియం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, రక్తపోటును నియంత్రించడానికి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయని తెలిపారు. రైతులను ఆదరిస్తూ నేరుగా పంట క్షేత్రాల వద్ద కొనుగోలు చేయాలని వినియోగదారులను కోరారు. ప్రభుత్వం డ్రాగన్ ఫ్రూట్ రైతులకు అండగా ఉండి దిగుబడి నష్టపోకుండా ప్రయోజనాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమలో పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి...**

**- జహీరాబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్..**

జహీరాబాద్ వెలుతురు జూలై 16:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు, విద్యార్థినిలు చాలా ఇబ్బంది పడుతున్నారని జహీరాబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి సర్వే నిర్వహించడం జరిగింది సర్వేలో వచ్చిన సమస్యలను వివరిస్తూ స్థానిక ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. జహీరాబాద్ డివిజన్ కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్ ముందర స్కూల్ జోన్ బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విద్యార్థులకు సరిపడ్డ వాష్ రూమ్ లేక నానా ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించడం జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్బంగా వారు 1.విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి, 2.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, 3.మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి, 4.విద్యార్థులకు ఉచిత బస్ పాసును ఇవ్వాలి, 5.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ నాయకులు మల్లేష్, అభి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## ఏ పార్టీ చిత్తసుద్ది ఎంత?

42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు గోల్కొండ కోటెక్కి గొంతెత్తి తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నవి!

**అడ్డు తగులుకున్నది ఎవరు అన్నది పెద్ద ప్రశ్న?**

1 కాంగ్రేస్ పార్టీ ఆర్డినెన్స్ ప్రత్యేక జీవో తెస్తామని అంటుంది
2 బి ఆర్ యస్ పార్టీ ఆర్డినెన్స్ జీవోలు చట్టబద్దత లేకుండ నిలబడవు సుప్రీమ్ కోర్ట్ వద్ద కొట్టి వేయబడుతవి ఇతర రాష్ట్రాల విషయంలో జరిగిన తీరు ఇదే అంటున్నవి
3 బిజెపి మతపరమైన రిజర్వేషన్ల అంగీకరించమని తెలంగాణ రాష్ట్రం బిసిల లెక్కలు తక్కువ చూపాయని తప్పుల తడకగా ఉన్నాయని అంటున్నవి.

ఈ చిక్కుముడి ఇలా ఉంటే హైకోర్ట్ విదించిన గడువు తరి దాపుల్లో ఉంది.
ఇలాంటి సమయంలో ఆర్డినెన్స్ తెవడామా?
పార్లమెంట్ 9 షెడ్యూల్ లో పెట్టించడమా?
అనే చిక్కుముడి విప్పడం పెద్ద శేష ప్రశ్న
ఈ విషయంలో బిసి సంఘాలు కుల సంఘాలతో ప్రదానమైన రాజకీయ పార్టీలతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయాలి సమస్య పరిష్కారం కోసం ఢిల్లీ పెద్దలను కలవాలి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వాన్ని తెలిపారు



**ఉన్నత విద్య మండలి చైర్మన్, బాలకృష్ణరెడ్డి నీ కలిసిన బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్**

### డిమాండ్స్

1). ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమంగా అమ్ముకుంటున్న బి,కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి
2). ఎస్సీ ఎస్టీ విద్యార్థుల మాదిరిగా బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలి
3). తక్షణమే బీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ కౌన్సిలింగ్లో పదివేల ర్యాంకు నిబంధన ఎత్తివేయాలి
4). బి కేటగిరి సీట్లను కూడా ప్రభుత్వమే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలి

హైదరాబాద్ వెలుతురు జూలై 16:

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న రూరల్ ఎస్ఐ కాశీ నాథ్..**




**జహీరాబాద్ వెలుతురు జూలై 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని రంజోల్ లో గల పాలిటెక్నిక్ కళాశాలో బుధవారం సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్-2006, ది తెలంగాణ ప్రివిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్-1997, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్-2009, చైల్డ్ లేబర్ యాక్ట్-2016, ఫోక్సు యాక్ట్ యాక్ట్-2012, మోటార్ వెహికల్ యాక్ట్ లాంటి తదితర చట్టాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించండి

**గ్రామాలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు వడ్డీలకు తెచ్చిన డబ్బులు చెల్లించలేక సర్పంచులు సూసైడ్ చేసుకుంటున్నారు బిల్లులు ఇవ్వండి**

**గ్రామాలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు వడ్డీలకు తెచ్చిన డబ్బులు చెల్లించలేక సర్పంచులు సూసైడ్ చేసుకుంటున్నారు బిల్లులు ఇవ్వండి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరిన తెలంగాణ సర్పంచుల జేసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**



ముఖ్యమంత్రి, పంచాయతీ మంత్రి బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించండి బిల్లులు విడుదల చేయక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి..! అందుకే 18వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో సర్పంచుల మహా ధర్నా విజయవంతం చేయాలి తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ పాలనలో ఒక తీవ్ర విషాద దశ కొనసాగుతోంది. ప్రభుత్వ మార్పు అనంతరం పూర్వపు సర్పంచ్‌లకు సంబంధించిన అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది సర్పంచ్‌లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకుని, తమ స్వంత ఖర్చులతో ం అప్పులు చేసి, వడ్డీకి డబ్బులు తెచ్చి ంప్రభుత్వ ఆదేశాలకు చేసిన సర్పంచ్‌లు ఇప్పుడు ఆ బిల్లులు రావడం ఆలస్యం కావడంతో భయంకరమైన ఒత్తిడిలో ఉన్నారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతోమందిని ఆత్మహత్యలు చేసుకునే స్థితికి నెట్టేస్తోంది. గ్రామ అభివృద్ధికి పనిచేసిన వారికి ఇది లభించాల్సిన న్యాయమైన జీతం అనుచితంగా పెండింగ్‌లో వేయడం చట్ట విరుద్ధం, మానవత్వ విరుద్ధం. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే, బాధితుల జాబితా పెరుగుతూనే ఉంటుంది. ఒకవేళ ప్రభుత్వం మేల్కొనకపోతే, బాధిత సర్పంచ్‌లు ఉద్యమానికి దిగక తప్పదు. సర్పంచ్‌ల ప్రాణాలు విలువలేనివేనా..? వాడిన పనికి డబ్బులు ఇవ్వకపోవడం అంటే ప్రభుత్వమే పుణ్యభూమి మీద దోపిడి చేసే వ్యవస్థగా మారిందా..? మన గ్రామాలు ఎదగాలి అంటే, సర్పంచ్‌లకు న్యాయం జరగాలి. ఇప్పుడు స్పందించకపోతే, రేపు చరిత్ర ప్రశ్నిస్తుంది! అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య మల్లయ్య గణేష్ రవి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చండూరు వెలుతురు జూలై 16:**

బుధవారం రోజున చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కీర్తిశేషులు నల్లగంటి కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా 2వ వార్డులోని ఎర్రజెల్ల కమలమ్మ పరమపదించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయిలు ఆర్థికసాయం అందించడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్,కల్మికొండ పారిజాత జనార్ధన్ , నల్లగంటి మల్లేశం,పున్న దర్మేందర్,భూతరాజు వేణు, ముజ్జు , గండూరి జనార్ధన్, రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య,బూతరాజు దశరథ,గజ్జెల కృష్ణారెడ్డి,చరణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు



హైదరాబాద్ జిల్లా కు చెందిన అమృత అనారోగ్యానికి గురి కావడం జరిగింది.. ఇది తెలుసుకున్న కోలా రమేష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకవెళ్ళడం జరిగింది... వారు వెంటనే స్పంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ను 20.000వేల రూపాయల చెక్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ చెక్ ని స్థానిక నాయకులు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబనికి ఇవ్వడం జరిగింది...

**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**

## నాబార్డ్ ద్వారా 200 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం




**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 16:**

అమ్రాబాద్ మండలం జంగం రెడ్డి పల్లి గ్రామంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతోట ప్రాజెక్టు అమలులో భాగంగా రెండో విడతగా మొత్తం 200 ఎకరాలలో గిరిజన రైతుల వ్యవసాయ భూములలో మామిడి, నిమ్మ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా మొదటగా జంగ%శీ% రెడ్డిపల్లి చెంచు గిరిజన రైతులు అయిన దాసరి నాగయ్య, ఉడతనూరు లింగస్వామి వ్యవసాయ పొలములో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ మొక్కలకు నీటి సదుపాయం కోసం బోరు బావులు ఏర్పాటు చేస్తున్నామని ప్రస్తుతం దాసరి నాగయ్య, లింగస్వామి పొలంలో నీటి వసతికి ఏర్పాట్లు పూర్తయ్యాయని రామ్కి ఫౌండేషన్ మేనేజర్ జాల మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ కి ఫౌండేషన్ , మేనేజర్లు జాల మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్ ఫీల్డ్ స్టాఫ్ సేవ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, కుంద మల్లికార్జున్ తిరుమలయ్య సంతోష్ లడ్డు యాదవ్ ,యాదయ్య మధు యాదవ్, బాలయ్య వెంకటేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో విద్యార్థులకు సమయానుగుణంగా గ్రామాలకు బస్సులు నడపాలి.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 16**



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపి విద్యార్థుల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయకుమార్ ఆర్టిసి అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం మాట్లాడుతూ, రామన్నపేట మండలంలో అమ్మనబోలు, వేములకొండ, కక్కిరేణి, చౌటుప్పల్ ప్రధాన రూట్లో బస్సులు సకాలంలో,నడవకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దీని మూలంగా చదువును మానేయాల్సి వస్తుందని, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ రోజుకు సుమారుగా 100 రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. వెంటనే బస్సులు పునరుద్ధరించి విద్యార్థుల సమయానగుణంగా బస్సులు నడపాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సందీప్, బూడిద ఆదిత్య, భూక్య సంతోష్, యాదాసు కళ్యాణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

- **8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి.**
- **బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్.**

**భువనగిరి వెలుతురు న్యూస్ జూలై 16**



ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని.అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని.అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. సామాజిక వేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపిం చారు. వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరిం చమని, ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడు. యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని.. ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫా లుగా రూ.1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాం డ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో సామాజిక వేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బైరి దీపక్ గౌడ్, శివ, ఆకుల భువనేశ్వర్, గూడూరు నిఖిల్, మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోలుగురి రమేష్ కు రూ.2 లక్ష 50 వేల ఎల్ ఓ సి అందజేసిన కోలా రమేష్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 16:**

అనారోగ్యం బారిన పడి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తిరుమలగిరి మండల పరిధి తాటిపాముల గ్రామానికి చెందిన మోలుగురి రమేష్ కొన్ని నెలల అనారోగ్యంతో బాధపడుతున్నాడు కావున ఈరోజు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో LOC చెక్కు ఆందజేయడం జరిగింది, అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి కి సహకరించిన కోల రమేష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మన్ననూర్ బాలుర గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్





**వెలుతురు న్యూస్, అచ్చంపేట/ అమ్రాబాద్ జూన్ 16:**

అమ్రాబాద్ మండలం లోని మన్ననూరు గ్రామంలో గల గిరిజన గురుకుల విద్యాలయాన్ని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్ ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం నాడు విద్యాలయాని సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడాడు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించాడు. పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం భోజనాలు చక్కగా అందుతున్నాయని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలల్లో త్రాగునీటి కోసం నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంటును పరిశీలించారు. హాస్టల్లో వండిన భోజన పదార్థాలను రుచి చూచారు. విద్యార్థులకు మెనూ ప్రకారం చక్కగా భోజనాలు పెట్టాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో గిరిజన గురుకుల మహబూబ్నగర్ రీజినల్ కోఆర్డినేటర్ సుధాకర్, డిటిడిఓ యాదమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి సంకీర్తరెడ్డి జన్మదిన వేడుకలు



**చండూరు వెలుతురు జూలై 16:**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సుశీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ & డెవలపర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్తరెడ్డి జన్మదిన సందర్భంగా చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం మరియు చండూర్ టౌన్ పార్టీ అధ్యక్షుల అనంత చంద్రశేఖర్ గౌడ్ సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు గంట సత్యం దొటీ వెంకన్న కలిమికొండ జనార్ధన్ నలగంటి మల్లేశం రామ్మూర్తి జనార్ధన్ ధర్మేందర్ కృష్ణారెడ్డి వేణు ముజు మల్లేష్ మరియు తదితరులు పాల్గొని సంకీర్త రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ం

## ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2025 జాతీయ సదస్సు



**తూప్రాన్, వెలుతురు జులై, 16:**

ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2025 జాతీయ సదస్సు ఈ నెల 19న హైదరాబాద్ తార్నాక లోని సెంట్ ఆన్స్ జెనరలేట్ లో హ్యూమన్ రైట్స్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ లో హ్యూమన్ రైట్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హెచ్ ఐఆర్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి తెలిపారు.

**ఈ నెల 19న హైదరాబాద్ తార్నాక లోని సెంట్ ఆన్స్ జెనరలేట్ లో హ్యూమన్ రైట్స్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్**

**హ్యూమన్ రైట్స్ గురించి అవగాహన సదస్సు**

**హెచ్ ఐఆర్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి**

బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 తేదీ రోజు తార్నాకలోని సిసిఎంబి పక్కన నాగార్జున నగర్ కాలనీ హైదరాబాద్ లో సెంట్ ఆన్స్ జనరల్ ఎట్ లో జాతీయ సదస్సును అవగాహన సదస్సు అలాగే హ్యూమన్ రైట్స్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్టల కళావతి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జడ్జి హైకోర్టు జస్టిస్ బి చంద్రకుమార్, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, ఎండోమెంట్ శాఖ మంత్రి కొండా సురేఖ, అలాగే స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోయర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, అతిథులుగా తెలంగాణ ఎమ్మెల్సీ లు కోదండరాం, అద్దంకి దయాకర్, సెయింట్ ఫ్యాక్టరీస్ మోడల్ స్కూల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ విద్య స్రవంతి, జై భీమ్ రావు పార్టీ అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జ్ జాడ శ్రవణ్ కుమార్, రిటైర్డ్ సిఐడి చీఫ్ ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్, షాప్ ఎక్స్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి, ప్రొఫెసర్ డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, విచ్చేస్తున్నట్లు కళావతి తెలిపారు. ఇది ఉదయం 9:30 నుంచి సాయంత్రం 6 వరకు ఒక రోజు మొత్తం ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రెసిడెంట్ కొంగర అనిల్ కుమార్, డాక్టర్ ప్రశాంత్ గుడిపై, పుచ్చల రాంబాబు, మహారాజ్ అంజలియా, బి కళావతి, జి నర్సింలు తదితరులు హాజరైతున్నట్లు కళావతి తెలిపారు. కావునా తెలంగాణ రాష్ట్రంలోనీ ఐ.హెచ్.అర్.ఎఫ్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం చాటుకున్న గంగోరిగూడెం గ్రామస్థులు



**మునుగోడు వెలుతురు జూలై 16:**

గంగోరిగూడెం గ్రామంలో అనారోగ్యంతో కోతి మృతి చెందడం జరిగింది. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పానుగంటి పారిజాత నర్సింహా గౌడ్ గ్రామ పెద్దలతో చర్చించి సంప్రదాయ పద్ధతులతో పడే కట్టి డప్పు వాయిద్యాలతో దహన సంస్కారలు చేయడం జరిగింది.

## రైతుల సమస్యల పరిష్కరానికి అహర్నిశలు కృషి

### - ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్ వెలుతురు జూలై 16:**
రైతుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చెయ్యడానికి ప్రయత్నిస్తానని, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని జహీరాబాద్ శాసనసభ సభ్యులు కొనింటి మాణిక్ అన్నారు. రాజినెల్లి గ్రామ రైతులు ఓవర్ లోడ్ విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్న విషయాన్ని మండల బీఆర్ఎస్ నాయకులు మ్యాతరి ఆనంద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఇదే విషయమై ఎమ్మెల్యే కి క్లుప్తంగా వివరిస్తూ రాజినెల్లి గ్రామంలో ఓవర్ లోడ్ సమస్య కారణంగా రైతుల బోర్లు, బావుల వద్ద మోటార్లు కాలిపోయి ఇబ్బందులు పడుతున్నారని వివరిస్తూ స్థానిక ఎమ్మెల్యే మణిక్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వారు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరనికి చర్యలు తీసుకోవాలని అదేశించడంతో బుధవారం నాడు నూతన 63 కెవి ట్రాన్స్ ఫార్మర్ బిగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్య పరిష్కరానికి కృషి చేసిన ఎమ్మెల్యే మణిక్ రావు కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, సాయన్న, ఈశ్వరప్ప పాటిల్, నర్సింలు, మధుకర్ ఫాస్టర్, మొహమ్మద్ వహబ్, మొహమ్మద్ ఫయాజ్, మొహమ్మద్ ముస్తఫా, లైన్ మెన్ మొహమ్మద్ ఇలియజ్, లడ్డు, ఎవన్, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులో అచ్చుతప్పులు.

**- సరి చేయాలన్న వినియోగదారుడు.**

**- సంవత్సరం గడుస్తున్న పట్టించుకోని అధికారులు.**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**
అధికారుల అలసత్వంతో ఆధార్ కార్డులో నమోదైన అచ్చుతప్పులను సవరించాలని, కార్యాలయాల చుట్టూ సంవత్సరం నుండి తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వినియోగదారుడు ఎస్.కె షామీన్ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన, ఎస్.కె షామీన్ 1975 లో జన్మిస్తే, పుట్టిన తేదీ ప్రకారం ప్రస్తుతం 50 సంవత్సరాలు ఉన్నాడు. కానీ ఆధార్ కార్డు తయారు చేసేటప్పుడు 1975 కి బదులు 1875 అచ్చు తప్పుగా పడిందనీ, దాని ప్రకారం 50 సంవత్సరాలకు బదులు 150 సంవత్సరాల వయసు నమోదు అయిందని జరిగిన తప్పిదాన్ని సవరించాలని సంబంధిత కార్యాలయాలు చుట్టూ సంవత్సరం నుండి తిరుగుతున్న పట్టించుకోవడంలేదని, వెంటనే జిల్లా అధికారులు స్పందించి తప్పు పడిన జన్మ తేదీని సవరించాలని, లేనిచో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బెల్లంపల్లి వాసి కాంపల్లి శంకర్ కు గవర్నర్ చే డాక్టరేట్ పట్టా ప్రదానం.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**



బెల్లంపల్లి పట్టణానికి చెందిన విద్యావేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎఫ్ఏసి, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ కాంపల్లి శంకర్, బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కామర్స్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ డాక్టరేట్ ను సాధించారు. 2006లో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి బ్యాచ్ లో ఎంకామ్ ఈ కామర్స్ చదివి పీజీ పట్టా అందుకున్న ఆయన, పీహెచ్డీ రెండవ బ్యాచ్ లో కామర్స్ విభాగంలో మొట్టమొదటి ర్యాంక్ సాధించి పరిశోధన ప్రారంభించారు. నిర్ణీత కాలంలో పరిశోధన పూర్తి చేసి కామర్స్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. దీనికి సంబంధించి కాన్వకేషన్ పట్టాను బుధవారం గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థి స్థాయి నుంచే అంచెలంచెలుగా ఎదిగి.. బెల్లంపల్లి లో కాంపల్లి శంకర్, మానవత్వం.. సేవాతత్వం.. విద్యాతత్వం దాగి ఉన్న వ్యక్తి, సాటి మనిషికి సాయం చేసే గుణంతోపాటు అడగని వారికి కూడా సేవ చేసే ఆలోచన.. అత్యున్నత చదువులు చదవాలనే కుతూహలం ఆయనను ప్రత్యేకమైన వ్యక్తిగా నిలిపింది. విద్యార్థి దశ నుండే చదువులో చురుకుగా ఉండి డిగ్రీ వరకు బెల్లంపల్లిలోనే చదివిన ఆయన, పీజీ, పీహెచ్డీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఇవేకాక బీఈడీ, బీపీఈడీ, ఎంఏ ఇంగ్లీష్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా జ్యోతిర్ వాస్తు వంటి కోర్సులు చదివి ప్రస్తుతం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ చలానాలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న శంకర్, తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి కామర్స్ డాక్టరేట్ పట్టాను సాక్షాత్తు గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం ఆయన సన్నిహితులు, స్నేహితులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**
జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆపరేటర్లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలలో నెలకొన్న మరమ్మత్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి ఒక రోజు అక్కడ నిద్రించాలని, మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు



అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన పంట సాగు మెళకువలను అందించాలని తెలిపారు. నివాస స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం పొందుతున్న లబ్దిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టడంతో పాటు నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన బేస్మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాలు, మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసేలా పనులను పర్యవేక్షించాలని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మోటార్లు, పైప్లైన్ల లీకేజీ మరమ్మత్తులను తక్షణమే చేపట్టిన నీటి సరఫరాను పునఃరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేలా సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ అందించాలని, అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల పెంపకం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని,



పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అర్హులైన జాబ్కార్డులు కలిగిన ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన





విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో పాడయిన ఆర్.ఓ. ప్లాంట్ను మరమ్మత్తు చేసి పునఃరుద్దరించి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరెడ్డితో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి





బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న



మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భగనుల్లో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి.

**- మందమర్రి ఏరియా జిఎం జి, దేవేందర్.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16**
భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి, సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి, పాటుపడాలని, మందమరి ఏరియా జనరల్ మేనేజర్ జి, దేవేందర్ అన్నారు. బుధవారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో కాసిపేట ఒకటి, రెండు, గనులలో 100 మస్టర్లు చేయని గైర్ హాజరు కార్మికులకు, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు, సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, ప్రతి ఉద్యోగి డ్యూటీలకు గైర్హాజరు కాకుండా, హాజరు శాతాన్ని పెంచుకొని, సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఇప్పటినుండి అయినా గైర్హాజర్ కార్మికులు పునరాలోచించి, ప్రతినెల 20 మస్టర్ల చేయాలని





సూచించారు. కౌన్సిలింగ్ కు 214 మందికి, 74 మంది గైర్హాజరు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు,ఏఐటీయూసీ నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా భుక్యా చాత్రు బాధ్యతల స్వీకరణ



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 16

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా భుక్యా చాత్రు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. భుక్యా చాత్రు గతంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకులుగా పని చేశారు.

## 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం

**- వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం**

**- ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**




**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**

ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని సీఎం చంద్రబాబు తెలిపారు. వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047'పై టాటా సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సీఎంకు దిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికి నివేదికలో టాస్క్‌ఫోర్స్ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటు-ంది. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు అందుబాటులో వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతాం. ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు. విశాఖకు గూగుల్ రాబోతోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 పాలసీ తీసుకొచ్చాం' అని చంద్రబాబు వివరించారు.

## నిధులు రాహుల్‌కు..నీళ్లు బాబుకు

**- బూడిద తెలంగాణ ప్రజలకు**

**- ఎక్స్ వేదికగా కెటిఆర్ వ్యంగ్య విమర్శలు**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.... గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో...ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టు-కో.. ఒక్క బొట్టు-నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీ-ఆర్ ఘాటు-గా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటు-న్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

## బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

**- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



## సవాళ్లు విసరడం...పారిపోవడం రేవంత్ నైజం

**- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు**

**- దళిత బంధు సాధనసమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్**



**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు-పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

**- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట**

**- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## కదులుతున్న బస్సులో ప్రసవం

**- పుట్టిన బిడ్డను విసరి పడేసిన యువతి**

**- డ్రైవర్ ఫిర్యాదుతో పోలీసుల అరెస్ట్**

**ముంబయి,జూలై16( వెలుతురు):**



కదులుతున్న బస్సులో ఓ యువతి ప్రసవించింది. అనంతరం పసికందును బస్సు కిటికీలో నుంచి బయటకు విసిరేయడంతో బాబు చనిపోయాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని పర్భాణీ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రితిక దీరీ అనే యువతి, అల్తాఫ్ షేక్‌తో కలిసి పూణే నుంచి పర్భాణీకి వెళ్తోంది. సంత్ ప్రయాగ్ ట్రావెల్స్‌లో స్లీపర్ కోచ్‌లో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. పెత్రి-సెలూ రహదారిపై రాగానే రితికకు పురటి నొప్పులు రావడంతో పండంటి మగ బిడ్డకు జన్మనించింది. వెంటనే బాబును గుడ్డలో మూటకట్టి బస్సులో కిటికీలో నుంచి షేక్ బయటపడేశాడు. డ్రైవర్ గమనించి కిటికీలో నుంచి వస్తువు బయటపడడంతో బస్సును నిలిపివేశాడు. డ్రైవర్‌ను వారిని ప్రశ్నించగా తన భార్య రితిక వాంతులు చేసుకోవడంతో గుడ్డతో సహా బయటపడేశానని వివరణ ఇచ్చాడు. డ్రైవర్‌కు అనుమానం రావడంతో రోడ్డు వెంట పరిశీలించగా పసికందు దేహం కనిపించింది. వెంటనే డ్రైవర్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఇద్దరు భార్యభర్తలమని సమాధానం చెప్పారు. దంపతులమని చెప్పడానికి సరైన ఆధారాలు వారి వద్ద లేవు. ఏడాదిన్నర నుంచి పుణేలో కలిసి ఉంటు-న్నామని పోలీసులకు ఇద్దరు వివరణ ఇచ్చారు. యువతిని ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బిఎన్ఎస్ సెక్షన్ల కింద 94(3)(5) కింద కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. పసికందు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**

మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది.శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్- కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

**- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

తెలంగాణ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌లను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది. లబ్ధిదారులకు చెందాల్సిన వీటిని వీరు తమ ఖాతాల్లోకి మళ్లించారు.

## ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**

తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా పూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**- బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేల్చిన పోలీసులు**

**- ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్**




**న్యూఢిల్లీ, జూలై16(వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీలో పలు స్కూళ్లకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఐదు ప్రైవేట్ స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం కలకలం రేపింది . దీంతో అధికారులు వేగంగా స్కూళ్లను ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున భద్రతా తనిఖీలు చేపట్టారు అధికారులు. ఢిల్లీలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం ఇది వరుసగా మూడో రోజు కాగా.. ఇప్పటిదాకా వచ్చిన బెదిరింపులు అన్నీ ఫేక్ అని పోలీసులు తేల్చారు. ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం వేరువేరు సమయాల్లో 5 స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలిపారు అధికారులు. ఉదయం 5 :26 గంటలకు ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్ కి బెదిరింపులు వచ్చాయని.. ఆ తర్వాత 6: 30 గంటలకు వసంత్ కుంజ్ లోని వసంత్ వ్యాలీ స్కూల్ కి, 8 : 12 గంటలకు హౌజ్ ఖాస్ లోని మదర్ ఇంటర్నేషనల్ స్కూల్ కి, 8: 11 నిమిషాలకు వెస్ట్ విహార్ లోని రిచ్ మాండ్ స్కూల్ కి బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. విషయం తెలుసుకున్న వెంటనే స్కూళ్లకు చేరుకున్న భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారని.. ఎక్కడా కూడా అనుమానాస్పద వస్తువులు లభించలేదని స్పష్టం చేశారు అధికారులు. ఈ క్రమంలో ముందు జాగ్రత్త చర్యగా పలు స్కూళ్లకు సెలవు ప్రకటించాయి యాజమాన్యాలు. మొత్తం మీద, ఇటీవల కాలంలో ఢిల్లీలోని తొమ్మిది పాఠశాలలకు ఇటు-వంటి పది బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ అన్ని ఫేక్ అని తేల్చిన అధికారులు అనుమానాస్పద వస్తువులేవి లభించలేదని స్పష్టం చేశారు.

## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

**- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన**

**- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు**

**- బిఆర్ఎస్‌కు అనుబంధంగాన కార్మిక సంఘం**

**హైదరాబాద్,జూలై16( వెలుతురు):**



బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్‌ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు-పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

## గిరిజన గ్రామాల మధ్య పులిజోన్ చిచ్చు

**అదిలాబాద్, జూలై 16, ( వెలుతురు)**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట్,రాంపూర్ పునరావాస గ్రామాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. 94 మంది లబ్ధిదారులకు ఇక్కడ వ్యవసాయ భూములు కేటాయించింది. దీన్ని నచ్చన్ ఎల్లాపూర్ గొండ్ గూడ రైతులు వ్యతిరేకించారు. వ్యవసాయ భూముల పంపిణీలో అటవీ,పోలీస్,రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి, ఎంపీడీవో రేవంత్ చంద్ర ఆధ్వర్యంలో అటవీ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి పంపిణీకి సిద్ధమయ్యారు. కేటాయించడానికి గుర్తించిన రెవెన్యూ భూములకు హద్దు రాళ్ళు వేసేందుకు అధికారులు వచ్చారు. అక్కడ నచ్చన్ ఎల్లాపూర్ గోండుగూడ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ భూములు తమవని కష్టపడి సాగచేసుకున్నామని అధికారులకు తెలియజేశారు. ఈ భూముల జోలికి రావద్దంటూ రెవెన్యూ, అటవీ అధికారుల కాళ్ళు మొక్కేందుకు కాళ్ళ మీద పడ్డారు.అటవీ అధికారులు టైగర్ జోన్ పరిధిలో ఖాళీ చేసిన రాంపూర్, మైసంపేట పునరావాస గ్రామస్తులకు కేటాయించారు. ఈ భూమిని సాగుచేస్తున్న తమపై అటవీ భూమి అని కేసులు పెట్టారని తెలియజేశారు. ఈ భూమికి తామే అర్హులమని, పంటలు వేస్తే తమకే ఇవ్వాలంటూ రైతులు డిమాండ్ చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్రవాగ్వాదం చోటు చేసుకుంది. కేటాయించిన భూముల హద్దులు చూపెడతాము రమ్మని పిలవడంతో మైసంపేట్, రాంపూర్ ప్రజలు వచ్చారు. అధికారుల చర్యలు అడ్డుకోవడానికి నచ్చన్ ఎల్లాపూర్ గోండుగూడ గిరిజన రైతులు వచ్చారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు చెప్పినా వినకపోవడంతో రెండు రోజుల తర్వాత మళ్లీ హోద్దుల ఏర్పాటు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం అందరూ వెనుదిరిగారు.

## రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న కమలం




**రంగారెడ్డి, జూలై 16, ( వెలుతురు)**

స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సమాయత్తం అవుతోంది. ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా నాయకులను, శ్రేణులను సంసిద్ధులను చేయడానికి రంగం సిద్ధం చేసిం ది. ఈమేరకు మంగళవారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అవుషాపూర్‌లో రాష్ట్ర పదాధికారులతో ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా వచ్చారు. వర్క్‌షాపునకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి అభయ్‌పాటిల్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ తేదీల వారీగా ప్రకటించా రు.ఈనెల 18 నుంచి ఆగస్టు 20వరకు వరుసగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నామినేషన్లు వేసిన తర్వాత తదుపరి కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నారు. అంతకుముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అవినీతి, ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను నల్లగొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో మొట్టమొదటి పర్యటన చేశానని, ఈపర్యటనలో వివిధ వర్గాల ప్రజలను కలిసి నట్లు తెలిపారు. గ్రామాల్లో బీజేపీ బలం పెరుగుతోందని, ప్రజలు బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.గతంలో భారతీయ జనతా పార్టీకి ఒక్క ఎమ్మెల్యే, నలుగురు ఎంపీలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని, ప్రతీ ఎన్నికలో బీజేపీ ఓటుశాతం, ప్రాతినిధ్యం పెరుగుతోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలిచేలా విజయసంకల్పంతో ముందుకు సాగాలని, అందుకుకార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని, అందరం కలిసిమెలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అందులో 10 శాతం మతపరమైన రిజర్వేషన్లను కలుపాలని చూస్తోందని ఇది బీసీలకు వ్యతిరేకమైన చర్య ఉన్నారు. మతపరమైన కారణాల వల్లే ఆనాడు భారతదేశ విభజన జరిగిందన్న విషయాన్ని గుర్తుచేశారు.విద్యా, ఉద్యోగాల్లో మతపరమైన 4 శాతం రిజర్వేషన్లను బీజేపీ గతంలోనే వ్యతిరేకించిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం ఇప్పుడు రాజకీయాల్లోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజల కోసం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచేలా ఇప్పటినుంచే కృషి చేయాలన్నారు.

## కనిపించని వరుణుడు... ఎండుతున్న పంటలు

**మెదక్, జూలై 16, ( వెలుతురు)**

ఖరీఫ్ సాగుకు సిద్ధమైన అ న్నదాతలకు,కన్నీటి కష్టాలు ఎదురవుతున్నా యి. మండల వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో సాగయ్యే ప్రధాన పంటలు పత్తి, వరి, మిర్చిఇతర వాణిజ్య పంటలపై వరుణుడు తన ప్రభావాన్ని చూపుతున్నాడు. ఈ సీజన్లో జూన్ నెల ప్రారంభంలో రైతులు పత్తి, నారుమళ్ళను నాటారు. ఇప్పటివరకు సరైన వర్షాలు పడకపోవడంతో అవి మొలకెత్తలేదు.రైతులు మళ్లీ జూలై నెలలో పత్తి విత్తనాలు రెండవసారి నాటారు .అవి మొలకెత్తిన తర్వాత వర్షాలు కనుమరుగు అ య్యాయి. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం జాడలేక ప్రభు త్వం సాగర్ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయక పంట పొలాలు బీటలు వారడంతో కాలువల కింద వ్యవసాయం చేస్తున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇం జన్ల ద్వారా నీరు అందిస్తూ పంట ను కాపాడుకోవటానికి భగీరథ ప్రయ త్నం చేస్తున్నారు. కళ్ళ ముందే ఎండుతున్న పంటలను చూసిన రైతు తట్టుకోలేకపోతున్నారు.. నాట్లు వేశామని ఆనందపడిన అన్నదాతలు నేడు సాగునీరు లేక ఎండుతున్న పంటలను చూసి బావురుమంటున్నారు. సకాలంలో వర్షాలు పడతా యని, కాలువలతో సాగునీటికి ఇబ్బంది ఉండదని పంటలు వేసిన అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. నియోజక వర్గంలో సుమారు లక్ష ఎకరాల్లో వరి సాగవుతుంది. వరి సాగు చేసిన రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.కళ్ల ముందే బీటలువారి ఎండుతున్న పంటలనుకాపాడు కోవడానికి అన్నదాతలు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కాలువలో ఉన్న అరకొర నీటిని ఆయిల్ ఇంజన్లతో తోడి పంటలను కాపాడుకో వటానికి అష్టకష్టాలు పడుతు న్నారు. పొలంలో చుక్కనీరు లేక నెర్రెలు ఇచ్చి.. ఎండిపోతు చూసి రైతు ఆవేదన చెందు తున్నారు. కొద్దిపాటి నీటిని తొడటానికి రోజుకు ఆయిల్, ఇంజను అద్దె కలిపి రోజుకు 2 వేల రూపాయలు అదనంగా ఖర్చవుతుందని, ఇప్పటికే ఎకరాకు రూ. 22 వేలు ఖర్చు చేశామని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగర్ నీటిని విడుదల చేస్తే ఎ లాంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయం చేసుకుంటామని లేకపోతే ఆత్మహత్యలే శరణ్య మంటున్నారు.

## పొలిటికల్ జంక్షన్ లో కవిత...

**హైదరాబాద్, జూలై 16, ( వెలుతురు)**



పార్టీనే తనదంటున్నారు.. అధినేతను ఒక్క మాట అనడానికి కూడా ఇష్టపడట్లేదు. అపోజిషన్ గులాబీబాస్‌ను విమర్శిస్తే కూడా ఆమె సహించట్లేదు. కానీ అన్నతో పేచీ..కేసీఆర్ చుట్టూ దయ్యాలంటూ కుంపటి రాజేసి..పొలిటికల్ జంక్షన్‌లో నిల్చున్నారు ఎమ్మెల్సీ కవిత. కేసీఆర్‌కు కాళేశ్వరం నోటీసులు ఇచ్చినా..చివరకు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చినా..ఆమె రియాక్ట్ అయ్యారు. కేసీఆర్‌ను విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఏకంగా ఇందిరాపార్క్ దగ్గర నిరసన కూడా తెలిపారు.ఆ ధర్నాలో ఒక్క బీఆర్ఎస్ నేత కూడా పాల్గొనలేదు..అది వేరే సంగతి. సరే అదంతా అలా ఉన్నా..లేటెస్ట్‌గా బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో మొదలైన వివాదం.. కవితపై ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం లేచాయి. సోషల్ మీడియాలో అన్నివర్గాలు మల్లన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ కూడా మల్లన్న మాటలను తప్పుబట్టారు. అయితే సొంత పార్టీ నుంచి మాత్రం కవితకు మద్దతు లభించలేదు.ఎమ్మెల్సీ మధుసూదనాచారి, జగదీశ్వర్ రెడ్డి మినహా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులే కాదు పార్టీ ముఖ్యనేతలెవరూ మల్లన్న వ్యాఖ్యలపై కనీసం స్పందించలేదు. ఇదే ఎమ్మెల్సీ కవితను మరింత అసంతృప్తికి గురిచేస్తోందట. తనకు పార్టీ అండగా లేకపోవడం..కనీసం మాట వరుసకు అయినా ఖండిస్తూ ఓ ప్రకటనో, ట్వీటో చేయకపోవడం కవితను కలచివేస్తోందట. అందుకే ఇక కారులో ఉండే పరిస్థితి లేదనే నిర్ణయానికి కవిత వచ్చేశారన్న టాక్ విన్పిస్తోంది.. .బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్ సర్కార్ చర్యలను అపోజిషన్ బీఆర్ఎస్ తప్పుబడుతోంది. ఆర్డినెన్స్ తెచ్చి హడావుడి చేసే ప్రయత్నం తప్ప చిత్తశుద్ధి లేదని విమర్శిస్తోంది. ఇదే సమయంలో జాగృతి తరఫున కవిత సంబరాలు చేయడం బీఆర్ఎస్‌లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఎమ్మెల్సీగా ఉంటూ పార్టీ లైన్‌కు విరుద్ధంగా కవిత వెళ్తున్నారన్న సంకేతాలు మంచివి కావని పలువురు కీలక నేతలు అభిప్రాయపడుతున్నారు. సేమ్‌టైమ్ ఆమె కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని గతంలోనే వార్తలు వచ్చాయి. లేటెస్ట్‌గా తీన్మార్ మల్లన్న కూడా అదే విషయాన్ని చెప్పారు. మొన్నటి క్యాబినెట్ విస్తరణలోనే కవిత మంత్రి కావాల్సి ఉండే అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారితీశారు. ఈ డెవలప్‌మెంట్స్ నేపథ్యంలో కవితను బీఆర్ఎస్ అధినాయకత్వం చాలా లైట్ తీసుకుంటుందట.సోమవారం డే మొత్తం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సుదీర్ఘంగా భేటీ అయి..బీసీ రిజర్వేషన్లు, కాళేశ్వరం, బనకచర్ల, లోకల్ బాడీ పోల్స్, పార్టీ ఫ్యూచర్ ప్లాన్స్‌పై డిస్కస్ చేశారట. కానీ కవితపై మల్లన్న చేసిన వ్యాఖ్యలు గురించి గానీ..కవిత సంబరాల అంశానికి సంబంధించి గానీ ఒక్కమాట కూడా కేసీఆర్ ప్రస్తావించలేదని తెలుస్తోంది.కనీసం ఆమె పేరును కూడా కేసీఆర్ ప్రస్తావించలేదని..దీంతో కేటీఆర్, హరీశ్‌లు కూడా ఆ విషయాన్ని మాట్లాడలేదని బీఆర్ఎస్ ఇన్ సైడ్ టాక్. ఇక కాళేశ్వరం విచారణకు వెళ్లేప్పుడు కేసీఆర్‌ను కలిసేందుకు కవిత వెళ్లగా అప్పుడు కూడా ఆయన కనీసం మాట్లాడడానికి ఇష్టపడలేదన్న లీకులు వచ్చాయి. అనారోగ్యంతో హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్న తండ్రిని పరామర్శించేందుకు వెళ్తే అక్కడ కూడా కవితను కేసీఆర్ పట్టించుకోలేదట.ఈ పరిస్థితులన్నీ గమనించిన కవిత..ఇక తాను బీఆర్ఎస్‌లో ఉండలేనని సన్నిహితులతో చెప్తున్నారట. పార్టీలో ఉండడమా.. బయటకు రావడమా? అనే విషయంపై అత్యంత క్లోజ్‌గా ఉండేవాళ్లతో డిస్కస్ చేస్తున్నారట కవిత. బీఆర్ఎస్‌ను వీడితే కొత్త పార్టీ పెట్టాలా లేక మరేదైనా పార్టీలో చేరాలా.? జాగృతి తరఫునే తన యాక్టివిటీని నడిపించి..కేసీఆర్ పిలిచి మాట్లాడినప్పుడే వెళ్లాలా అనే దానిపై కవిత మల్లగుల్లాలు పడుతున్నారట. ఇక మొదటినుంచీ కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్న ఓ వర్గం తనకు పూర్తి అండగా ఉంటుందని భావిస్తున్నారట కవిత. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చే విషయంపై ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే బెటర్ అనే ఆలోచనకు కవిత వచ్చారని అంటున్నారు. స్థానిక ఎన్నికలకు ముందే కవిత కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. అయితే గతంలోనూ కవిత బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పడం ఖాయమన్న చర్చ జరిగింది. ఇప్పుడు తాజా పరిస్థితులతో మరోసారి ఆమె కారు దిగడం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. రాజకీయంగా కవిత అడుగులు ఎటువైపు పడుతాయో చూడాలి మరి.

# పేదరికం లేని సమాజం కోసమే పి4

- **జిల్లాలో 95 వేల బంగారు కుటుంబాల గుర్తింపు**
- **పేదలను పైకి తీసుకుని వచ్చేలా ముందుకు రావాలి**
- **ధనవంతులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి**
- **పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో నాదెండ్ల సమీక్ష**


**ఏలూరు,జూలై16( వెలుతురు):**



సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు అధికారులతో ఏర్పాటు-చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ఉద్దేశ్యాలను తెలియజేసి, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సమాజంలో 10 శాతంగా ఉన్న ధనవంతులు, అట్టడుగు స్థాయిలో ఉన్న 20 మంది నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు చేయూత నివ్వడమే పీ4 లక్ష్యమన్నారు. పేదలకు సేవచేద్దామని, వారి జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు సంకల్పించి సదుద్దేశ్యంతో ఉన్న ధనవంతులకు పీ4 కార్యక్రమం ఒక మంచి వేదికన్నారు. జిల్లాలో ఇంతవరకు 95 వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, వారిలో ఇంతవరకు 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు. పీ4 కార్యక్రమంపై మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి లేదని, వారికి వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మార్గదర్శకులు నిధులు ఇవ్వడమే కాక పీ4 స్ఫూర్తిని అర్థం చేసుకుని బంగారుకుటుంబాలకు వారు అందించే సాయం ఏ విధంగా ఉపయోగపడుతుంది, వాటి ద్వారా ఆ కుటుంబాలు ఏ విధంగా ఆర్థికాభివృద్ధి సాదిస్తున్నాయనే తెలుసుకునేందుకు సమయాన్ని కూడా వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. బంగారు కుటుంబాలలో సమస్యలు తెలుసుకుని, ఆయా కుటుంబాలలోని పిల్లలకు విద్య, వారి జీవనోపాధికి అవసరమైన , ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆ కుటుంబం అభివృద్ధి వైపు అడుగులు వేసేలా మార్గదర్శి చేయూత అందిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై మంచి విజన్ కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో రూపొందించిన విజన్-2020 ఫలాలను ఇప్పుడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని, అదేవిధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 సాధన-కై- విజన్ యాక్షన్ ఎ÷-లాన్ ను సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా మొదటి స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. పీ4 కార్యక్రమంలో మార్గదర్సకులు అందించే నిధులు, వాటి వినియోగం, బంగారుకుటు-ంబాలు అభివృద్ధి, తదితర అంశాలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, వివరాలను పీ4 వెబ్సైటు లోపొందుపరచడం జరుగుతుందన్నారు. జిల్లాలో మరింతమంది మార్గదర్శులను గుర్తించి పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసి జిల్లాలో పేదరికాన్ని రూపుమాపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పీ4 కార్యక్రమంలో సర్వే నిర్వహించి 99 వేల 905 బంగారు కుటు-ంబాలను గుర్తించామని, ఇంతవరకు 129 మార్గదర్శకులు గుర్తించి 5181 కుటు-ంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు. పీ4 కార్యక్రమంలో మార్గదర్సకులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మార్గదర్శకులకు పీ4 కార్యక్రమం స్ఫూర్తిని తెలియజెసి, వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు- చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన పీ4 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిరుపేద కుటుంబాలలో ఆర్థిక కారణాలతో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, మార్గదర్శకులుగా వచ్చేందుకు ప్రవాసాంధ్రులు ఎందరో ఉన్నారని, వారికి పీ4 స్ఫూర్తిని అధికారులు తెలియజేసి, పీ4 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఉన్న ధనవంతులకు పేదల జీవితాలను మార్చి, బంగారుమయం చేయాలనే సేవా దృక్పధం కలిగిన ధనవంతులకు పీ4 కార్యక్రమం పెద్ద అవకాశమన్నారు. సమాజంలో ఆర్థిక అంతరాలు తొలగించేందుకు పీ4 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. తానూ 10 లక్షల రూపాయల విలువ చేసే 100 గొర్రెలను పేద కుటుంబాలకు అందించి వాటి ద్వారా కొంతకాలంలో మరిన్ని గొర్రెలు ఉత్పత్తి ఐన తరువాత తనకు తిరిగి ఇచ్చే పద్ధతిన అందించనున్నారు. అదేవిధంగా తన నియోజకవర్గంలో పాముకాటు-, ప్రమాదాల కారణంగా పాడి పశువులను కోల్పోయిన పాడిరైతులకు వారు కోలుకునే వరకు తన పాడి పశువులను అందిస్తున్నాన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలను మార్గదర్శకులుగా గుర్తించి వారి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు- చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పీ4 కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదల జీవన ప్రమాణాల స్థాయి మెరుగు పడుతుంద న్నారు. ఈ సందర్భంగా బుట్టాయిగూడెంలో వెదురు తో హ్యాండీక్రాఫ్ట్ తయారు చేసే గిరిజనులను అడవిలో వెదురు పొందిందేందుకు ఆటంకాలు కలిగిస్తున్న అటవీ శాఖాధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల జీవనోపాధికి వెదురు హ్యాండీక్రాఫ్ట్ తయారు చేస్తున్నారని, వారి ఉపాధి దెబ్బతినే విధంగా వెదురు సేకరణపై ఆంక్షలు విధించవద్దని అటవీ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తాము మార్గదర్శకులుగా చేపట్టిన సేవా పనులను తెలియజేసారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, ఆర్టీసీ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణా-వికారాబాద్ మార్గం రైల్వే లైన్ సర్వే పూర్తి


**హైదరాబాద్, జూలై 16, ( వెలుతురు)**



తెలంగాణ ప్రజలకు తీపి కబురు. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. కృష్ణా- వికారాబాద్ కొత్త రైల్వే లైన్ తుది సర్వే పూర్తయింది. సుమారు 122 కిలోమీటర్ల ఈ మార్గం, రూ. 2,000 కోట్ల అంచనా వ్యయంతో ఈ లైన్ నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన %ణూ=% ఈ నెలాఖరుకు రైల్వేబోర్డుకు చేరనుంది. కృష్ణా-వికారాబాద్ మార్గం పూర్తయితే హైదరాబాద్-గోవా మధ్య దూరం 35-40 కి.మీ. తగ్గుతుంది.తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లు ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొచ్చింది. మరికొన్ని స్టేషన్లు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. అదే సమయంలో రైల్వే కనెక్టివిటీ పెంచేందుకు కొత్త మార్గాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా.. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ అందుబాటులో రానుంది. నారాయణపేట జిల్లా కృష్ణా రైల్వేస్టేషన్ నుంచి వికారాబాద్ వరకు ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి సంబంధించిన తుది సర్వే (ఫైనల్ లొకేషన్ సర్వే) విజయవంతంగా పూర్తయ్యింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా డీపీఆర్ రైల్వేబోర్డుకు చేరే అవకాశం ఉందని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ మీదుగా వెళ్లనుండటం గమనార్హం.కృష్ణా-వికారాబాద్ నూతన రైల్వే లైన్ కోసం చాలాకాలంగా డిమాండ్ ఉంది. రైల్వే కనెక్టివిటీలో వెనుకబడిన వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లోని పలు ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని ప్రజలు ఆశిస్తున్నారు. గత ఏడాది జనవరి 31న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ రైల్వే లైన్ విషయమై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ రైల్వే లైను నిర్మాణ వ్యయాన్ని 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించాలని ఆయన లేఖలో కోరారు. తుది సర్వేలో భాగంగా ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ, భూసంబంధిత అంశాలపై సమగ్ర విశ్లేషణ జరిగింది.కృష్ణా-వికారాబాద్ లైనులో రేట్ ఆఫ్ రిటర్న్ ఐదారు శాతం వరకు వస్తుందని రైల్వే అధికారులు అంచనా వేసినట్లు సమాచారం. సాధారణంగా 10 శాతం ROR ఉంటే రైల్వేశాఖ సులభంగా ఆమోదిస్తుంది. అయితే, ప్రాథమిక సర్వేలోని అలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొడంగల్ నియోజకవర్గ కేంద్రానికి కొంత దూరంగా ఉన్న ప్రాథమిక అలైన్‌మెంట్‌ను, స్టేషన్‌ను అక్కడి ప్రజలకు చేరువలో ఉండేలా మార్చారు. ప్రతిపాదిత రైల్వేలైన్‌ను కృష్ణా-మక్తల్-నారాయణపేట-దామరగిద్ద-బాలంపేట-దౌల్తాబాద్-కొడంగల్-పరిగి-వికారాబాద్ వరకు నిర్మించనున్నారు. మొత్తం 122 కిలోమీటర్లు కాగా.. అంచనా వ్యయం సుమారు రూ. 2 వేల కోట్లు. ఈ ప్రతిపాదిత రైలు మార్గం కార్యరూపం దాల్చి, నిర్మాణం పూర్తయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి గోవాలోని మడ్‌గావ్ రైల్వేస్టేషన్‌కు జడ్చర్ల, గద్వాల, కర్నూలు, డోన్, గుంతకల్ మీదుగా ట్రైన్లు వెళు న్నాయి. కృష్ణా-వికారాబాద్ మార్గం అందుబాటులోకి వస్తే హుబ్బళ్లి, గోవాలోని మడ్‌గావ్‌కు 35-40 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉంది. దీని ద్వారా తక్కువ సమయంలోనే హైదరాబాద్ నుంచి గోవాకు చేరుకోవచ్చు. అంతేకాకుండా, తాండూరు సిమెంటు పరిశ్రమల నుంచి సిమెంటు రవాణా సులభం అవుతుంది. ప్రస్తుతం గుంతకల్ మార్గంలో ట్రాక్ రద్దీగా ఉండటంతో అదనపు రైళ్లను ప్రవేశపెట్టడం కష్టంగా మారింది. ఈ ప్రతిపాదిత మార్గంతో ఆ సమస్య ఉండదు. ఇది ప్రాంతీయ అభివృద్ధికి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు రైల్వే బోర్డు ఆమోదం పొంది, త్వరితగతిన కార్యరూపం దాల్చాలని స్థానికులు, వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి

# సేమ్ సీన్... ఆల్ పార్టీస్

హైదరాబాద్, జూలై16( వెలుతురు):



తెలంగాణలోని ఏదైనా గ్రామంలోకి వెళ్లి కాంగ్రెసోళ్ల గురించి అడిగితే తిడుతున్నారు. మరి బీఆర్ఎస్ సంగతేంది అంటే మద్దతుగానూ మాట్లాడడం లేదు. అసలు బీజేపీని పట్టించుకోవడం లేదు. ఇలాంటి దృశ్యం తెలంగాణలో ఎప్పుడూ లేదు. ఏదో ఒక పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారు ఇక్కడి వారు. కానీ ఎందుకో ఇప్పుడు మూడు ప్రధాన పార్టీల విషయంలో జనాల్లో విముఖత స్పష్టంగా కనిపిస్తోంది. కొత్త శక్తులు, పార్టీలు వచ్చే స్కోపు లేదు. సో ఈ మూడింటిలోనే ఒకదాన్ని ఎంచుకోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతానికి ఏ పార్టీకి కూడా అంతగా ఎడ్జ్ లేని వాతావరణం అయితే స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణ ప్రజల తీర్పు ఖచ్చితంగా ఉండేది.. అనాదిగా ట్రాక్ రికార్డ్ చూస్తే ఏదో ఒక పార్టీకి పట్టం కట్టేవారు. క్లియర్ కట్ మెజార్టీ అయితే ఈ ప్రాంతంలో వచ్చేది. ప్రజలు సూటిగా సుత్తిలేకుండా ఆలోచించేవారు. అయితే తెలంగాణలో పార్టీలు ఎక్కువయ్యాయి. మంది ఎక్కవైతే మజ్జిగ పలుచన అయినట్టు.. జనాలు మారిపోయారు. మూడు పెద్ద పార్టీలు.. మధ్యలో చిన్నా చితక పార్టీలతో మొత్తం కలగపులగంగా తయారైంది.తెలంగాణలో బరువుకు మించి హామీలతో గద్దెనెక్కింది కాంగ్రెస్ సర్కార్. రేవంత్, నేతల దూకుడుతో.. బోలెడంత సంక్షేమం, అభివృద్ధి, వేలకు వేలు అకౌంట్లో పడిపోతాయిన జనం భ్రమించి ఓటేశారు. కానీ తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందని.. కేసీఆర్ అప్పుల పాలు చేశాడని రేవంత్ జరుపుకుంటూ వచ్చేశారు. మొత్తానికి కిందా మీదా పడి డబ్బులు సర్దుకుంటూ సంక్షేమం పంచుతున్నా.. కొందరికి పడుతూ.. మరికొందరికి పడక వ్యతిరేకత అయితే బాగా స్ప్రెడ్ అవుతోందని క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి అర్థమవుతోంది. ఎవరినీ అడిగినా కాంగ్రెస్ గురించి ప్రస్తుతానికి పాజిటివ్ గా స్పందించడం లేదు..మరి ఈ వ్యతిరేకత బీఆర్ఎస్ పై పాజిటివ్ గా మారుతుందా అంటే అదీ లేదు. ఎందుకంటే గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రజలు, ప్రజాప్రతినిధులకు దూరంగా పాలించారు. జనాలకు డైరెక్టుగా కనెక్ట్ కాలేకపోయారు. కొన్ని పథకాలు, సంక్షేమం బాగానే ఉన్నా.. బీఆర్ఎస్ నేతలు జనంలోకి రాకపోవడం వారిపై వ్యతిరేకతకు కారణమైంది. కాంగ్రెసోళ్లు మొత్తం జనాల్లోనే ఉండడం.. తెలంగాణ పట్టణ జనాభా కంటే గ్రామీణ జనాభా మొత్తం కాంగ్రెస్ వెంట నడిచింది. అసలు గ్రామాల్లోకి వెళ్లని బీఆర్ఎస్ ఓడిపోయింది. ఎమ్మెల్యే సీట్లు అన్నీ కూడా కాంగ్రెస్ రూరల్ లోనే గెలిచింది. బీఆర్ఎస్ ఎప్పుడైతే జనానికి దూరమైందో అదే వారి ఓటమికి కారణమైంది. ఇప్పటికీ కాంగ్రెస్ ను తిడుతున్నా.. బీఆర్ఎస్ నేతలు జనంలోకి రారు.. రాలేరు అన్న అపప్రదతో ఆ పార్టీకి మనస్ఫూర్తిగా జనాలు అనుకూలత చూపించడం లేదు..మరి బీజేపీది మరో కథ.. రెండేళ్లకోసారి అధ్యక్షుడిని మారుస్తూ ఏ బీజేపీ నేత ఎప్పుడు ఉంటారో.. ఎవరు నడిపిస్తారో.. అసలు నడిపిస్తామన్న వారికి అధ్యక్ష పీఠం ఎందుకు ఇవ్వరో అర్థం కాని పరిస్థితి. ఒక బలమైన నాయకుడిని ఎదగనీయకుండా కేంద్ర బీజేపీ నాయకత్వం తెలంగాణలో అసలు ఎలాంటి స్ట్రాటజీని అమలు చేస్తుందో బీజేపీ రాష్ట్ర నేతలకు కూడా అర్థం కాని పరిస్తితి. రాజాసింగ్ లాంటి నేతలు దీనిపై నిలదీస్తే 'గెట్ అవుట్' అంటూ గెంటించేస్తున్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో పట్టుమని పాతిక నియోజకవర్గాలకు కూడా బలమైన నేతలు, క్యాడర్ లేదు. ఇదే బీజేపీని తెలంగాణకు దూరం చేస్తోంది. సోదిలో లేకుండా చేస్తోంది..ఏతావాతా చెప్పొచ్చేది ఏంటయ్యా అంటే.. తెలంగాణలో ప్రస్తుతం ఏ పార్టీని చూసినా ఏమున్నాది గర్వకారణం అన్నట్టుగా ఉంది.

# బీసీ ఏలోకి ముదిరాజ్...

హైదరాబాద్, జూలై16( వెలుతురు):




తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్లను బీసీ డీ కేటగిరీ నుండి బీసీ ఏ కేటగిరీలోకి తక్షణమే మార్చాలని ముదిరాజ్ అధ్యయన వేదిక అధ్యక్షుడు, మాజీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ డిమాండ్ చేశారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో సోమవారం జరిగిన ముదిరాజ్ జెండా పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ముదిరాజ్ల జనాభా 60 లక్షలకు పైగా ఉందని.. అయినప్పటికీ వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్ల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక రిజర్వేషన్లు తప్పనిసరని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కూడా బీసీఏ కేటగిరీలో ముదిరాజ్‌లను చుర్చుతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే బీసీఏలోకి ముదిరాజ్ లను చేర్చాలని డిమాండ్స్ కూడా పెరుగుతున్నాయి. ముదిరాజ్ నాయకులు ఈ అంశంపై ప్రజాప్రతినిధులను కలుసుకొని వినతి పత్రాలను కూడా సమర్పిస్తున్నారు.ఇదిలా ఉండగా.. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లోని ప్రతి చెరువులో 18 ఏళ్లు నిండిన ముదిరాజ్లకు మత్స్యకార సొసైటీ సభ్యత్వాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని పిట్టల రవీందర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల సభ్యత్వాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా, జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున పోటీ చేసి, రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది వారి సామాజిక, రాజకీయ ప్రాధాన్యతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బొజ్జ నారాయణ, సలేందర్ శివయ్య, బోండ్ల గంగాధర్, బర్మ రాజనర్సయ్య, అనిల్, కిష్టయ్య, దర్శనం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ డిమాండ్ నెరవేరితే ముదిరాజ్ సామాజిక వర్గం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించే అవకాశం ఉంది. ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక పరిణామంగా మారే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం అత్యధిక జనాభా కలిగిన బీసీ కులాల్లో ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా వీరు విస్తరించి ఉన్నప్పటికీ, కొన్ని జిల్లాల్లో వారి జనాభా సాంద్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో ముదిరాజ్‌ల జనాభా అత్యధికంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతాల్లో మత్స్యకారులుగా, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే ముదిరాజ్‌లు ఎక్కువగా కనిపిస్తారు. అలాగే.. ఉమ్మడి నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో కూడా వీరి ఉనికి గణనీయంగా ఉంటుంది.

## చంద్రగిరి మండలంలో మరోసారి ఏనుగులు గుంపు బీభత్సం

తిరుపతి జూలై16( వెలుతురు):

చంద్రగిరి మండలం యల్లంపల్లిలో ఏనుగుల గుంపు మరోసారి బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి యల్లంపల్లిలో పంట పొలాలపై పడ్డ 7 ఏనుగుల మంద ఫెన్సింగ్ రాళ్లు, పంటలను ధ్వంసం చేశాయి. స్థానిక రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఏనుగుల నుంచి పంట పొలాలను రక్షించాలని ప్రభుత్వాన్ని గ్రామస్థులు, రైతులు కోరారు.

# రాజకీయాల్లో రాజనాల లాంటి విలన్ జగన్

- పార్టీని బతికించుకునేందుకు డ్రామా కంపెనీ
- కార్యాలయాన్నిమూసేసి స్టూడియో పెట్టుకుంటే మంచిది
- పెట్టుబడులు రాకుండా లేఖలు రాసిందెవరో చెప్పలి
- రఘురామను చిత్రహింసలు పెట్టింది మరిచారా
- పోలీస్ అధికారులను జైలు పాలయ్యేలా చేసిందెవరు
- జగన్ తీరుపై మండిపడ్డ టిడిపినేత నక్కా ఆనంద్ బాబు

అమరావతి, జూలై16( వెలుతురు):



జగన్ మోహన్ రెడ్డి మీడియాలో మీట్లాడిన తీరు చూస్తుంటే చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ హితవు పలికారు. ఈమేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై నక్కా ఆనందబాబు విరుచుకుపడ్డారు బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటూరా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా..కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామ కృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు- పెట్టారు. 11 సీట్లు- ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు- చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించు కోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు- పెట్టిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీసులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపుకున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనేయులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు. లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీ-డీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్టు- జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరి-కై-నా తెలుసా అని నిలదీవారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు.

# నక్సల్స్ కు ఛత్తీస్ ఘడ్ ఓపెన్ ఆఫర్

## సంసార జీవితం ఇస్తామని హామీ

రాయ్ పూర్, జూలై16( వెలుతురు):



నమ్మిన సిద్ధాంతం కోసం.. దోపిడీ లేని సమాజం కోసం.. నక్సల్స్ సంవత్సరాలుగా అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్నారు. అడవుల్లో బతుకుతూ.. సభ్య సమాజంలో మార్పుకు కృషి చేస్తున్నారు. దీనికోసం ఎంచుకున్న వారి పోరాటం కొన్ని సందర్భాల్లో సత్ఫలితాలను.. మరి కొన్ని సందర్భాలలో దుష్ఫలితాలను ఇస్తోంది. వీటి గురించి చర్చ పక్కన పెడితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఏరిపారేస్తోంది. ఇటీవలి కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులను కేంద్ర బలగాలు మట్టు పెడుతున్నాయి. వరుస ఆపరేషన్లతో ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు నక్సల్స్ లేని దేశంగా భారత్ ను మార్చుతామని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగానే చత్తీస్ గడ్ ప్రభుత్వం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది..చత్తీస్ గడ్ ప్రభుత్వం నక్సలైట్లకు సంసార జీవిత యోగాన్ని కల్పించేందుకు ఒక కొత్త పథకానికి రంగం సిద్ధం చేసింది. అయితే సంసారపు జీవితానికి మావోయిస్టులు ఆకర్షితులవుతారా? తిరిగి జనజీవన ప్రవంతిలోకి వస్తారా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. సంసార జీవితానికి ఆకర్షితులు కాని వారంటూ ఉండరు.. ఎందుకంటే 1990లో తిప్పారపు రాములు అనే నక్సలైట్ వరంగల్ నగరాన్ని తన కంటిచూపుతో శాసించేవాడు. ఎంతోమందిని మట్టుపెట్టాడు. వరంగల్ జాయింట్ కలెక్టర్ ను చూస్తుండగానే కిడ్నాప్ చేశాడు. అయితే ఇతడిని హన్మకొండలోని గుడిమండల్ అనే ప్రాంతంలోని సుధా నగర్ ఏరియాలో పోలీసులు ఎన్కౌంటర్ చేశారు. సుధా నగర్ ఏరియాలో రాములు ఉన్న ఇల్లు ఓ మహిళకు చెందింది. ఆ మహిళతో అతడికి సన్నిహిత సంబంధం ఉంది. అతడికి ఉన్న ఈ వీక్నెస్ ను పోలీసులు గుర్తించి.. ఆమె ఇంటికి వచ్చేది కనిపెట్టి.. చివరికి లేపేశారు. 1996లో ఉమ్మడి ఆదిలాబాద్ లో నస్పూర్ ఏరియాలో ఒక పెద్ద ఎన్కౌంటర్ జరిగింది. నాటి పీపుల్స్ వార్ గ్రూపుకు అనుబంధంగా ఉండే సింగరేణి కార్మిక సమాఖ్య అగ్ర నాయకుడు రమాకాంత్ అలియాస్ మాదిరెడ్డి సమ్మిరెడ్డి పోలీసులతో ఏకంగా 36 గంటల పాటు పోరాడాడు. నాడు అతడి చేతిలో సిఐ చక్రపాణి, ఇంకా చాలామంది కానిస్టేబుళ్లు చనిపోయారు.. రమాకాంత్ అత్యంత తెలివిగా తప్పించుకోవడంతో.. ఒకానొక దశలో పోలీసులు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. చివరికి రమాకాంత్ ఒక మహిళతో ఉన్నాడని తెలుసుకున్నారు. అతడు ఆమెతో ఉన్న ఇంటి పై కప్పుకు రంధ్రం చేసి.. అందులో నుంచి పెట్రోల్ పోశారు. నిప్పు అంటించి అంతం చేశారు. ఈ ఉదాహరణలు సంసార జీవితానికి దూరంగా ఉన్న అగ్రనేతల వీక్నెస్ పాయింట్లను బయటి ప్రపంచానికి తెలిసేలా చేశాయి.ఇప్పుడు మావోయిస్టులకు చత్తీస్ గడ్ ప్రభుత్వం ఓపెన్ ఆఫర్ ఇవ్వడంతో ఏం చేస్తారనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో దొరికిపోతున్న మావోయిస్టులు పోలీసులు నిర్వహించిన ప్రెస్ మీట్ లలో సంచలన విషయాలు చెబుతున్నారు.. దళంలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోతుందని.. అత్యాచారాలు నిరాటంకంగా జరుగుతున్నాయని మహిళా నేతలు చెబుతున్నారు. ఈ ప్రచారాన్ని మావోయిస్టు నేతలు ఖండిస్తున్నారు.. ఈ ప్రచారం ఎలా ఉన్నప్పటికీ.. సంసార జీవితాన్ని కోరుకొని మనిషి ఉండడు. సంసార జీవితానికి ఆకర్షితుడు కాని వ్యక్తి ఉండడు.. అలాంటప్పుడు చత్తీస్ గడ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.ఇక ప్రస్తుతం చత్తీస్ గడ్ రాష్ట్ర విషయానికి వస్తే బస్తర్ జిల్లాలోని కాంకేర్ ప్రాంతంలో 2010లో దాదాపు ఆరడజను మంది నక్సలైట్లు వివాహానికంటే ముందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారు. ఈ విషయాన్ని అక్కడ పోలీసులు గుర్తించారు. బస్తర్ పోలీసుల పరిశీలనలో 26 కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఇందులో 12 మందికి వైద్యుల పర్యవేక్షణలో తిరిగి సంసార జీవితాన్ని ప్రసాదించారు. మిగతా వారికి కూడా ఆ యోగాన్ని కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా లొంగిపోయే మావోయిస్టులకు గృహాలు.. వివాహాలు.. ఐవీఎఫ్ విధానంలో తల్లిదండ్రులయ్యే అవకాశాన్ని కల్పిస్తామని చత్తీస్ గడ్ హోం శాఖ మంత్రి విజయవర్మ ఇప్పటికే చెప్పడం గమనార్హం.

# మిధున్ రెడ్డి అరెస్టకు లైన్ క్లియర్

విజయవాడ, జూలై16( వెలుతురు):



మద్యం కుంభకోణం కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కూటమి ప్రభుత్వం. దీని ద్వారా భారీగా ధనం హవాలా రూపంలో విదేశాలకు వెళ్లిపోయిందని అనుమానిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో మద్యం ద్వారా వచ్చిన నగదును ఖర్చు చేసేందుకు కూడా వైసిపి సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటికే ఈ కేసులో కీలక అరెస్టులు జరిగాయి. మరోవైపు ఇప్పుడు ఎంపీ మిధున్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అప్పట్లో మద్యం కంపెనీలతో డీల్.. డిష్టలరీలను చేజిక్కించుకోవడం వంటి వాటిలో మిధున్ రెడ్డి కీలకపాత్ర పోషించారని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలింది. దీంతో మిధున్ రెడ్డిని అరెస్టు చేస్తారని ప్రచారం సాగింది. ఈ తరుణంలో మిధున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆయనకు నిరాశ ఎదురయింది.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ హయాంలో దూకుడుగా వ్యవహరించిన, అవినీతికి పాల్పడిన నేతలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా వైసిపి మద్యం పాలసీ ద్వారా వేలకోట్ల ముడుపులు అందాయని అనుమానిస్తోంది. దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల వరకు హవాలా రూపంలో దేశం దాటించారని కూడా అంచనా వేస్తోంది. ఈ మొత్తం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి పాత్ర ఉందని తేలింది. ముందుగా ఆయన అరెస్టు జరిగింది. అప్పటి సీఎంఓ కీలక అధికారి ధనుంజయ రెడ్డి, మొన్నటికి మొన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అయితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎంపీ కావడంతో ఆయన అరెస్టు విషయంలో దర్యాప్తు బృందం తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో కేసు హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు.. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టుకు తిరుగుతూ వస్తోంది. అయితే ఇప్పుడు హైకోర్టులో ముందస్తు బెయిల్ విషయంలో తీర్పు వచ్చింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్న ఇలాంటి సమయంలో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. అంటే మిథున్ రెడ్డి అరెస్టు జరగకుండా.. రక్షించలేమని న్యాయస్థానం తేల్చేసిందన్నమాట. మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి సూత్రధారి. ఈ విషయం వైయస్సార్ కాంగ్రెస్ మాజీ నేత విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. మద్యం కంపెనీలతో డీల్ కు సంబంధించి సిట్టింగులు జరిగాయని.. అందులో నేను కూడా ఉన్నానని.. కానీ ఆ కుంభకోణంతో తనకు సంబంధం లేదని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. అయితే ఇప్పుడు రాజ్ కసిరెడ్డి వెనుక మిథున్ రెడ్డి ఉన్నారని స్పష్టమవుతుంది. అందుకే విజయసాయిరెడ్డి రాజ్ కసిరెడ్డిని టార్గెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డి ద్వారా వ్యవహారం నడిపింది మిథున్ రెడ్డి అని.. ప్రతి శనివారం తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లి లెక్కలు చెప్పే వారని ఒక ప్రచారం అయితే ఉంది. అయితే లిక్కర్ స్కాం డబ్బులను మనీ లాండరింగ్ గా చేశారని.. దీనికి సంబంధించి సిట్ వద్దా స్పష్టమైన సాక్షాలు ఉన్నాయి. కానీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని ముందస్తు బెయిల్ పొందాలని మిథున్ రెడ్డి భావించారు. అయితే సుప్రీంకోర్టు వరకు ఈ ముందస్తు వెళ్ళగా.. హైకోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని ఆదేశించింది అత్యున్నత న్యాయస్థానం. కానీ హైకోర్టులో ఇప్పుడు షాకింగ్ తీర్పు వచ్చింది. మిథున్ రెడ్డి అరెస్ట్ కు లైన్ క్లియర్ అయ్యింది. ఒకటి రెండు రోజుల్లో అరెస్టు తప్పదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ– స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్–టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ–వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.







## ఏ సినిమాలో నటించకున్నా

# హిట్ కొట్టబోతున్నా

### బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కళాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు. ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ –టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. 'రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. కొందరేమో 5 గంటలు అంటూ పోస్టులు పెడుతున్నారు. అన్ని గంటలు ప్రేక్షకులు సీట్లలో కూర్చుంటారా లేదా అన్నది సందేహమే. కానీ రాజమౌళి ఏం చేసినా ఆలోచించే చేస్తారనే నమ్మకం నాకుంది. రన్ టైమ్ గురించి నాకు ఎలాంటి క్లారిటీ లేదు. దాని గురించి రాజమౌళికే తెలియాలి. ఆయన నాకేం చెప్పలేదు. రన్ –టైమ్ విషయంలో ఎలాంటి టె–న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి–ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# వార్-2పై పెరుగుతున్న అంచనాలు

### - డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ

ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, –టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.







# ఓటీటీకి రెడీ అవుతున్న తమ్ముడు

వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ –సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు–తెలుస్తోంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.


# తల్లిదండ్రులైన కియారా, సిద్దార్థ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు–వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా–సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది. షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు– కియారాతో పాటు– సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.



# రవితేజకు పితృవియోగం

## రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం



టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని మెగాస్టార్ చిరంజీవి ఓ పోస్ట్ సైతం పెట్టారు.



# తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

**- సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి వేంచేపు**

**తిరుమల,జూలై16( వెలుతురు):**
తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు- మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే




ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్త్రంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్త్రంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

## దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

**- ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ**

**నిజామాబాద్,జూలై16( వెలుతురు):**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు-, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.


## రోడ్డుపక్కన పసికందు వదిలివేత

- అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

**జనగామ,జూలై16( వెలుతురు):**
జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు-చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు-పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు-పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

**- హంతక మూఠా సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు**



**శ్రీనగర్,జూలై16( వెలుతురు):**
పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తుపాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడించాడు. ఆ దృశ్యాలను ప్రత్యక్షంగా చూసినట్లుగా పేర్కొన్నాడు. ఇక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బాట్కోట్ నుంచి పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్కు నుంచి బషీర్ అహ్మద్ జోథర్‌గా గుర్తించారు. బాట్కోట్, హిల్ పార్క్ రెండు ప్రాంతాలు కూడా పహల్గామ్‌లోనే ఉన్నాయి. విచారణలో ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఉగ్రవాదులు... లష్కరే తోయిబాతో అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ పౌరులుగా నిర్ధారించారు. హిల్ పార్కులోని ఒక గుడిసెలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారు. ఆహారం, లాజిస్టికల్ మద్దతు అందించారు. ఇక పర్వైజ్, బషీర్‌ను చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివార) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద అరెస్టు చేశారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు అధికారి మీడియాకు తెలిపారు. ఇక ప్రత్యక్ష సాక్షి దర్యాప్తు సంస్థతో కీలక విషయాలు పంచుకున్నాడు. 26 మందిని చంపిన తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు వెళ్లిపోతుండగా తనను ఆపారని చెప్పాడు. కల్మా పఠించమని అడిగారని.. తాను స్థానిక యాసలో మాట్లాడడంతో తనను విడిచిపెట్టేశారని పేర్కొన్నాడు. అనంతరం సంతోషంగా నాలుగు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారని చెప్పుకొచ్చాడు. ఇక పర్వైజ్, బషీర్ కొండ దగ్గర నిలబడి.. ఉగ్రవాదుల వస్తువులను చూసుకున్నారని వెల్లడించాడు. కాల్పులు అయిపోయాక.. ముష్కరులు వస్తువులు తీసుకుని వెళ్లిపోయారని పేర్కొన్నాడు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడి చేశారు. మతం ఆధారంగా దాడి చేశారు. ముస్లిం వ్యతిరేకులను 26 మందిని చంపేశారు. అయితే ఈ దాడిలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

**- ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు**

**- ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు**



**కడప,జూలై16( వెలుతురు):**
చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ- పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా నిధులివ్వండి

**- కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**
ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## నిమిష కేసులో కొత్త మలుపు

**- బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు**

**- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి**

**- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్**



**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**
యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు.

న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు-ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు-ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు-ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

**- లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత**

**హైదరాబాద్, జూలై16( వెలుతురు):**



తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు- పొడిగించింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ. 50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు- కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

## ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

**- పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి**

**- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్**

**న్యూఢిల్లీ,జూలై16( వెలుతురు):**
ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు. మే 10 నుంచి ట్రంప్ భారత్ పాక్ మధ్య సయోధ్య కుదిర్చినట్లు- సోషల్ మీడియాలో ప్రకటిస్తూ వస్తున్నారు.



## గాయపడిన యువకుడిని ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ జూలై16( వెలుతురు):**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. దిగులు చెందొద్దు... అండగా నేను ఉంటానంటూ రోడ్డు ప్రమాద బాధితుడికి ఆపన్న హస్తం అందించారు. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించేలా చొరవ చూపించారు.

మంగళవారం రాత్రి అధికారిక కార్యక్రమాలను ముగించుకొని వస్తున్న సమయంలో కేబుల్ బ్రిడ్జి కి సమీపంలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన పడి ఉన్న ఓ యువకుడిని చూసి చలించిపోయారు. వెంటనే తన వాహనాన్ని ఆపి కిందకి దిగి... బాధితుడికి ఆందోళనకు గురి కావొద్దంటూ ధైర్యం చెప్పారు. స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. స్వయంగా దగ్గరుండి క్షతగాత్రుడిని ఆటోలో నిమ్స్ ఆసుపత్రికి పంపించారు. సాయంగా ఓ కానిస్టేబుల్ ను కూడా వెంట పంపించారు. ఏదైనా అవసరం అయితే ఫోన్ చేయమని... వ్యక్తిగత సహాయకుడి ఫోన్ నంబర్ ఇచ్చారు. ఆసుపత్రికి చేరుకోగానే నిమ్స్ వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చొరవ తీసుకున్నారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందేలా కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com